సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఆదివారం | 18 మే 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 205
| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
ప్రజ్ఞ
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహళ షష్ఠి రా.2.15, ఉత్తరాషాఢ మ.3.44 వర్జ్యం రా.7.45 నుంచి 9.22 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.30 నుంచి 5.25 వరకు

## ఉగ్రవాదం అంతమే ఆపరేషన్ సిందూర్



6 లో

- ఉగ్రవాదంపై భారత్ చేపట్టిన అత్యంత సునిశితమైన దాడిగా వెల్లడి
- ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా కచ్చితమైన దాడులని స్పష్టం
- ఆపరేషన్ సిందూర్‌పై ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు

## మంత్రి శ్రీధర్ బాబుకు కోర్టులో ఊరట



2 లో

- శ్రీధర్‌బాబు సహా 13 మందిపై నమోదైన కేసును కొట్టివేసిన నాంపల్లి కోర్టు
- 2017లో కాంగ్రెస్ నేతలపై కేసు నమోదు చేసిన గత ప్రభుత్వం
- న్యాయమే గెలిచిందని, ఇది రైతుల విజయమని శ్రీధర్‌బాబు వ్యాఖ్య

# దేశానికి మహిళలు ఆదర్శం

- మహిళా శక్తి దేశానికి అండ
- మహిళా సంఘాలకు ప్రోత్సాహం
- రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోంది
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



3 లో

దేశాన్ని గెలిపించిన శక్తి .. మహిళలదని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినవుడు, 1971లో పాకిస్థాన్తో యుద్ధం జరిగిన సమయంలోనూ ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు. శనివారం జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్లో వి హబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంతడ్డి ప్రసంగించారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని ముఖ్యమంత్రి రేవంతడ్డి చెప్పారు. దేశానికి మహిళలు ఆదర్శం మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్దని ముఖ్యమంత్రి రేవంతడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.

# పాక్ ఉగ్రవాదంపై దౌత్య యుద్ధం

- అఖిలపక్ష బృందాల ప్రపంచ పర్యటన
- విపక్షం నుంచి శశిథరూర్, కనిమొళి, సుప్రియా సూలేలకు సారథ్య బాధ్యతలు
- మిత్రదేశాలు, ఐరాస భద్రతా మండలి సభ్యదేశాల్లో పర్యటన

పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై దౌత్య యుద్ధానికి భారత్ సిద్ధమైంది. ఇందుకోసం ఏడు అఖిలపక్ష బృందాలను కీలక మిత్రదేశాలు, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్యదేశాలకు పంపనుంది. ఒక్కో బృందంలో ఐదుగురు సభ్యులు ఉంటారు. ఈ బృందాల విదేశీ పర్యటన మే 23 లేదా 24న ప్రారంభమయ్యే అవకాశం ఉంది.



6 లో

# తల్లిదండ్రులు లేని పిల్లలంతా ప్రభుత్వ బిడ్డలే



3 లో

- అనాధ పిల్లలకు ఆరోగ్య రక్షణ కల్పిస్తాం
- శిశు విహారులో అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందజేసిన మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్

ఇందిరమ్మ ప్రజాపాలనలో అందరికీ ఆరోగ్య రక్షణ కల్పిస్తామని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) స్పష్టం చేశారు. శనివారం శిశువిహార్లో అనాధ చిన్నారులకు ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డులను మంత్రి పొన్నం ప్రభాకర్తో కలిసి సీతక్క అందజేశారు.

## భారత సైన్యానికి పాక్‌లో చేరుకోలేని ప్రాంతం ఏదీ లేదు

- నియంత్రణ రేఖ వెంబడి తంగ్ధర్ సెక్టార్లో జమ్మూ కశ్మీర్ ఎల్‌జీ మనోజ్ సిన్హా పర్యటన
- సైనికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఎల్‌జీ



6 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## మరోసారి సీఎం రేవంత్‌పై ఆగ్రహం

- తిడితే తిట్టిన అంటారు.. విమర్శిస్తే ప్రశ్నిస్తారు
- మరి ఈ రైతుల గోస ఎవరు పట్టించుకోవాలి
- నెల రోజులు కొనుగోలు సెంటర్స్ లో కొనే దిక్కు లేకపోతే ఎలా..?
- ముఖ్యమంత్రి భూమ్మీదికి దిగిరండి
- రెండు రోజుల్లో కొనుగోలు చేయండి
- ఎంపీ ఈటల రాజేందర్




2 లో

ఆరుగాలం పండించిన పంట తన కళ్ళముందే నీళ్ల పాలైనప్పుడు, నేల పాలైనప్పుడు రైతుల గోస, కన్నీళ్లు వర్ణనాతీతం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

# బెదిరింపులకు భయపడం

- మేము అణ్వాయుధాలకు బెదరం
- ప్రధాని మోడీ ఏ అవకాశాన్నీ వదిలిపెట్టలేదు
- దేశాన్ని సురక్షితంగా ఉంచే పని ప్రధాని చేశారు
- 2014కి ముందు, రోజు ఉగ్రదాడులు జరిగేవి
- అప్పటి ప్రభుత్వంలో ఎవ్వరూ స్పందించేవారు కాదు
- ప్రస్తుతం మోడీ ప్రతీ అంశంపై స్పందిస్తున్నారు
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు

భారతదేశాన్ని అభివృద్ధి చేయడంలో ప్రధాని మోడీ ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దేశాన్ని సురక్షితంగా ఉంచే పని ప్రధాని మోడీ చేశారన్నారు. గాంధీనగర్ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 2014 కి ముందు, ప్రతిరోజూ ఉగ్రవాద దాడులు జరిగాయని.. కానీ అప్పటి ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు అలా కాదని శత్రు దేశానికి తగిన సమాధానం చెబుతామన్నారు. సైన్యం ఇటుకలకు రాళ్లతో ప్రతిస్పందించిందని అన్నారు. సైన్యం కారణంగా తాము గర్వంగా తలలు పైకెత్తామన్నారు.



6 లో

## గోదావరిపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించాలి


- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క
- సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



2 లో

బంజార హిల్స్‌లోని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నివాసంలో ఆయనతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క భేటీ అయ్యారు.గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునే విధంగా ములుగు నియోజకవర్గంలో గోదావరి నది మీద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించాలని ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

## అంతా ఇంతే!




అద్భుత కట్టడం వెనుక ఉన్న మీ గురించి చెబుతారో లేదో సార్

## పోలీస్ ప్రతిష్ట పెంచాలి



3 లో

- పోలీస్ సిబ్బంది ఉత్తమంగా పనిచేయాలి
- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్

పోలీసు సిబ్బంది ఎవరికివారు ఉత్తమ సేవలందించినట్లయితే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో రాష్ట్ర డిజిపి శనివారం నాడు సమావేశం అయ్యారు.

# రైతులు నచ్చిన మెచ్చిన భూభారతి రెవిన్యూ చట్టం

- అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలి
- ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు
- రాష్ట్రంలో 32 మండలాలు భూభారతి చట్టం తీసుకొచ్చాం
- ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం
- ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తేదీన 10,956 రెవెన్యూ అధికారులను నియమిస్తాం
- రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవిన్యూ చట్టం.. రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మెదక్ జిల్లా చిలిపి చెడు మండలం శీలం పల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిసిరిస్ట్ చైర్మన్ మెట్టు సాయి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



2 లో

## బీసీల చైతన్యంకు గ్రామ పర్యటనలు

- బీసీలు ఉద్యమంపై అవగాహన కల్పించేందుకు
- మన ఆలోచన సాధన సమితి అధ్యక్షుడు కటకం నర్సింగరావు



3 లో

## రాష్ట్రంలో భారీ వర్షాలు



3 లో

- రాబోయే మూడు రోజులు పలుచోట్ల భారీ వర్షాలు
- నేడు, రేపు కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు
- గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం



# జూన్ మొదటి వారంలో కేబినెట్ విస్తరణ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశంపై టీపీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నిజామాబాద్లో మంత్రివర్గ విస్తరణపై స్పందించిన ఆయన, ఈ నెల చివరిలో లేదా జూన్ మొదటి వారంలో కేబినెట్ విస్తరణ జరగవచ్చని అభిప్రాయపడ్డారు. వివిధ సమీకరణాల కారణంగా మంత్రివర్గ విస్తరణ ఆలస్యం అవుతున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్నవారెంతైనా ఎక్కువగా ఉన్నప్పటికీ ఖాళీల సంఖ్య తక్కువగా ఉండటం వలన ఆలస్యం జరుగుతోందని అసహనం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణపై తుది నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకోవాల్సినదని, వారి పార్టీ కేవలం సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తున్నామని తెలిపారు. హైకమాండ్ ఇంకా ముఖ్యమంత్రి ఈ విషయంలో తుది నిర్ణయం తీసుకుంటారని, వీలైనంత త్వరగా విస్తరణ జరుగుతుందని ఆశ వ్యక్తం చేశారు. అలాగే, మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, ఆమె మాటలను తప్పుగా వక్రీకరించడం జరిగిందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఫేక్ న్యూస్ నిబంధనలను తెలంగాణలో కూడా అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. టీపీసీసీ కార్యవర్గం ఈ నెల 26, 27 తేదీల్లో సమావేశమవ్వనున్నదని కూడా చెప్పారు.

ఇంకా, తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు విషయంలో ప్రతిపక్షాల ప్రచారాలు తప్పుడు వార్తలేనని ఖండించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన విషయానికి వస్తే, అది సర్వసాధారణం అని, మహిళలకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రాధాన్యం ఇతర పార్టీలతో పోల్చలేనిదని అన్నారు.

## రైతులు నచ్చిన మెచ్చిన

# భూ భారతి రెవిన్యూ చట్టం..

● అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలి ● ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు
● రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చాం ● ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం ● ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తేదీన 10,956 రెవెన్యూ అధికారులను నియమిస్తాం
● రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నాం ● అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నను...● నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగింది
● రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవిన్యూ చట్టం.. రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా చిలిపి చెడు మండలం శీలం పల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిసిరిస్ట్ చైర్మన్ మెట్టు సాయి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు.. భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. శిల్పిచేడ్ మండలంలో ఉన్న 16 రెవెన్యూ గ్రామాల్లో 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజ్ కు సూచన చేశారు. ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు..శనివారం సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం తరపున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు.. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ. అందరికీ మెతుకు పెట్టిన జిల్లా మెదక్ జిల్లా అని కొనియాడారు కానీ మెదక్ మాత్రం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు. గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అలా ఈ ప్రభుత్వం ఉండకూడదని ఎంపీ రఘునందన్ రావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. రెవిన్యూ పరంగా ఉమ్మడి మెదక్ జిల్లాను విభజించారని. మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం లేవని వాటికి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్షించి ప్రభుత్వ కార్యాలయం నిర్మించేలా కృషి చేయాలి అన్నారు. ఆధార్ కార్డు ఇచ్చినట్లే రైతులకు భూభారతి చట్టంలో భూధాన్ కార్డు ఇవ్వాలని ఆలోచన మంచి పరిణామం అన్నారు. గౌతాపూర్ గ్రామంలో 10 సంవత్సరాల నుంచి రైతులకు పట్టా పాస్ బుక్కు లేక వారు పండించిన ధాన్యాన్ని కూడా వారూ అమ్ముకునే పరిస్థితిలో లేదన్నారు వారంతా గిరిజన బిడ్డలేనని వారికి పాస్ బుక్ లు ఇప్పించి వారి సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని. ఇదే విషయాన్ని నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా మంత్రి దృష్టికి తీసుకురాగా దానికి మంత్రి స్పందిస్తూ గౌతాపూర్ రైతుల సమస్యను త్వరలోనే పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇంటికి వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.. చిన్న చిన్న విషయాలకు రైతులు కోర్టులకు వెళ్తున్నారని దానివలన కోర్టులపై భారం పడుతుందని ఇప్పటికే దేశంలో 5 కోట్ల కేసులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. భూభారతి చట్టంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద నా నియోజకవర్గంలో నా మండలాన్ని ఎంపిక చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నాన్నారు. గతంలో ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. సాదా బైనామా కింద దరఖాస్తులు పెట్టుకున్న వారికి కూడా భూభారతిలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు భూమి తక్కువగా ఉంది రైతులు ఎక్కువమంది ఉన్నారని అలాంటి వాటిని పరిష్కరించాలన్నారు. మెదక్ జిల్లాలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది కాబట్టి రెవెన్యూ ఫారెస్టు సంబంధించిన భూతాగాదాలను పరిష్కరించాలన్నారు అలా శివంపేట మండలం నవ పేటకు సంబంధించి గ్రామం మొత్తం 1400 ఎకరాలు రెవెన్యూ ఫారెస్ట్ వల్ల ఒక్కరికి కూడా పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదు అన్నారు దాని స్పెషల్ కేసు కింద తీసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొంగోడు, రత్నాపూర్ గ్రామాలకు సంబంధించి పరంపోగు భూములను పరిష్కరించాలని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిల్క్ సైడ్ మండలం కొత్తగా ఏర్పాటు అయిందని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయం లేదని వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం ఎన్ఆర్ఈజీఎస్ భవనంలో నడుస్తుందని ఆడియో కార్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు.. నర్సాపూర్ నియోజకవర్గంలో గతంలో నర్సాపూర్లో నిర్మించిన 500 హత్నూరలో 140 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు చాలావరకు పెండింగ్లో ఉన్నాయని వాటికోసం నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.. అంతారం గ్రామాన్ని కౌడిపల్లి రెవెన్యూలో కలపాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... రెవెన్యూ వివాదహిత మండలం గా చిలిపిచేడు మండలాన్ని తీర్చిదిద్దాం... అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ సూచన ప్రకారం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో 14 నాడు భూభారతి చటం ప్రజలకు రైతులకు అంకితం ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి వర్యుల ఆదేశానుసారం ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించడం. జరిగిందన్నారు పాత ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. మండలంలో16 రెవెన్యూ గ్రామాలను తాసిల్దార్ నేతృత్వంలోని బృందం తో పర్యటించి దరఖాస్తులు తీసుకున్నాం.. అని వివరించారు. ఈ రెవెన్యూ సదస్సులో సుమారుగా 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జూన్ రెండు నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తాం. అని అన్నారు. అనంతరం చిలిపి చెడు మండలంలో ఉన్న ఐదు మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. మెదక్ ఆర్డిఓ రమాదేవి నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి. నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు సహదేవ్ ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కోర్టులో ఊరట



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మంత్రి శ్రీధర్ బాబుకు నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టులో ఊరట లభించింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా అధికారుల విధులకు ఆటంకం కలిగించారన్న కేసును శనివారం నాంపల్లిలోని ప్రత్యేక న్యాయస్థానం కొట్టి వేసింది. 2017 ఆగస్టు 23వ తేదీన పెద్దపల్లి జిల్లా బసంత్నగర్ పోలీస్టేషన్లో శ్రీధర్ బాబుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. శ్రీధర్ బాబుతో పాటు 300 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సరైన ఆధారాలు, సాక్ష్యాలు లేకపోవడంతో ఈ కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంతో రైతులు నష్టపోతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. న్యాయస్థానాలపైన తమకు నమ్మకం ఉందని చెప్పారు. తప్పుడు ఆరోపణలతో పెట్టిన ఈ కేసు ఎప్పటికీ నిలువదని అన్నారు. భూములు కోల్పోయిన రైతుల పక్షాన తాము నిలబడ్డామని తెలపారు. న్యాయమూర్తి ఈ కేసును కొట్టివేయడం జరిగిందని.. ఇది రైతుల విజయమని అన్నారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంలో పోలీసులు అడ్డగోలుగా రైతుల మీద లాఠీఛార్జ్ చేశారని, అప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాళేశ్వరం భూ నిర్వాసితుల పక్షాన తాము నిలబడ్డామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కేసు కొట్టివేయడం ఇది ప్రజల, రైతుల విజయమని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం కట్టిన రైతులకు ఉపయోగపడలేదని... ఈ ప్రాజెక్టు ఎంతోకాలం నిలవలేదని అన్నారు. కాళేశ్వరంపైన కమిషన్ విచారణ చేస్తోందని స్పష్టం చేశారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరికి ఈ కేసులో శిక్ష పడుతుందని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో కాళేశ్వరం పేరుతో భారీగా అవినీతికి పాల్పడ్డారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపణలు చేశారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డులు

● వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించాలని అధికారులకు కీలక సూచనలు ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యుపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా నేను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు.

## గచ్చిబౌలి స్టేడియంలో అందాల పోటీలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ సుందరి పోటీల్లో భాగంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న స్పోర్ట్స్ ఫైనల్స్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ,
తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.
హాజరైన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు
క్రీడాకారులు తాంగ్ –త మార్షల్ ఆర్ట్స్ , రోలర్ స్కేటింగ్ ప్రదర్శన చేశారు.
మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు చేశారు. అనంతరం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు.

# గోదావరి నది మీద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించాలి

● నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క
● సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బంజార హిల్స్ లోని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నివాసంలో ఆయనతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క భేటీ అయ్యారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునే విధంగా ములుగు నియోజకవర్గంలో గోదావరి నది మీద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించాలని ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు అందడం లేదని, ఎంత సాగునీరు అందక స్థానిక రైతులు తర తరాలుగా అన్యాయానికి గురవుతున్నారని సీతక్క వివరించారు. రామప్ప, లక్నవరం, పాకాల చెరువులతో పాటు ములుగు నియోజకవర్గం గుండా 100 కిలోమీటర్ల మేర గోదావరి పారుతున్నా, ఆ వనరులను వినియోగించుకునే విధంగా సాగునీటి ప్రాజెక్టు లేవని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునే విధంగా గోదావరి నది మీద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లకు అనుమతులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పలు ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిపాదనలను అంద చేశారు. దీంతోపాటు రామప్ప– లక్నవరం కెనాల్ నిర్మాణం అదనవు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. మంత్రి సీతక్క విజ్ఞప్తికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సంకులంగా స్పందించారు. ప్రతిపాదిత ప్రాజెక్టులపై ఫీజిబిలిటీ స్టడీ చేయించి, గోదావరి నదిపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం చేపడతామని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇవ్వగా మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రాతిపదిక ప్రాజెక్టులు...** : రామప్ప నుండి లక్నవరం చెరువుకి నీటిని తరలియించడమా ద్వారా ఆ ప్రాంతం రైతులకి ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాకుండా టూరిజం ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుంది. దేవాదుల పైప్లైన్ ద్వారా ఇంచ చెరువుకు గోదావరి నీటిని లిఫ్ట్ చేయాలి. రామప్ప చెరువు నుండీ పోట్లాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఐదు గ్రామాలలోని 5 వేళ ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. డి బి ఎం కాలువ ద్వారా జాకారం చెరువుకి నీటి మళ్లించి రైతులకు సాగునీటి అందించు ప్రాజెక్టు. గౌరారం వాగును మల్లూరు ప్రాజెక్టులోకి మరలించడం ద్వారా ఆ ప్రాంత రైతులకి సాగునీరు అందించవచ్చు. గిరిజన రైతుల భూములకు పాకాల చెరువు నుండి సాగునీరు అందించేలా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నిర్మిస్తే అది ఆయా మండలాలలో గిరిజన ప్రాంత రైతుల వ్యవసాయ అభివృద్ధి దోహదపడుతుంది అని మంత్రి సీతక్క తెలిపారు.

## హరీష్ రావు పార్టీ పెడతారనే ప్రచారం

● సయోధ్య కోసం హరీష్ రావు ఇంటికి కేటీఆర్
● బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నలుగురూ.. ఇప్పుడు నలుగురే ● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అధికారుల కమిటీలు సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నాయి.. ఉద్యోగుల ప్రమోషన్ ఇవ్వనప్పుడు.. డీఏలు ఇవ్వని పార్టీ గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు.. హరీష్ రావు పార్టీ పెడతారు అని ప్రచారం జరుగుతుంది.. అందుకే బుజ్జగించడానికి కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లాడని ఆరోపించారు. అయితే, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నలుగురే.. ఇప్పుడు నలుగురే అని పేర్కొన్నారు. హరీష్ ఇంటికి కేటీఆర్ వెళ్లి పార్టీలో ఉండాలని బ్రతిమిలాడుకుంటున్నాడని ఆది శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. అయితే, హరీష్ రావును పక్కన పెట్టారు ఫోటో లేకుండా చేశారని ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. సయోధ్య కోసం బావ బామ్మర్దులు కలిసి ఉంటారు.. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం మూసివేయం అన్నారు. దేవాలయ పూజలు కొనసాగుతాయి.. 150 కోట్ల రూపాయలు ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.. శృంగేరి పీఠంకి అనుబంధంగా ఉంటుంది వేములవాడ ఆలయం.. శృంగేరి పీఠం అనుమతి లేకుండా ఇటుక కూడా తీయం అన్నారు. ఆలయాన్ని మూసేయ వద్దు.. దర్శనాలు కొనసాగాలని చెప్పారు.. ఆలయ విస్తరణ పనులు చేస్తున్నాం.. 30 గుంటలది.. నాలుగు ఎకరాలు విస్తరణ చేస్తున్నాం.. ఇంద్రుడు, సూర్యుడు, రాముడు, పంచ పాండవులు దర్శనం చేసుకున్న దేవాలయం.. శృంగేరి పీఠం చెప్పినట్టే చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు.

# మరోసారి సీఎం రేవంత్‌పై ఫైర్

● తిడితే తిట్టిన అంటారు.. విమర్శిస్తే ప్రశ్నిస్తారు ● మరి ఈ రైతుల గోస ఎవరు పట్టించుకోవాలి
● నెల రోజులు కొనుగోలు సెంటర్స్‌లో కొనే దిక్కు లేకపోతే ఎలా..? ● ముఖ్యమంత్రి భూమ్మీదికి దిగిరండి
● రెండు రోజుల్లో కొనుగోలు చేయండి ● ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆరుగాలం పండించిన పంట తన కళ్ళముందే నీళ్ల పాలైనప్పుడు, నేల పాలైనప్పుడు రైతుల గోస, కన్నీళ్లు వర్ణనాతీతం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారంశ్శా ఘట్కేసర్ మండలం ఏదులాబాదులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చి 20 రోజులకు పైగా అయిందని చెప్పిన రైతులు. ఇప్పటికీ మూడు సార్లు వర్షం వచ్చి తడిచి మొలకలు వచ్చాయని వాపోయారు. గట్టిగా అడిగితే బెదిరిస్తున్నారు తప్ప కొనుగోలు చేయడం లేదని చెప్పారు. 40 కేజీల బస్తాకు మూడున్నర, నాలుగు కేజీలు తరుగు తీస్తున్నారని రైతుకు తీవ్ర నష్టం చేస్తున్నారని వివరించారు. అధికారులతో మాట్లాడిన స్థానిక వ్యవసాయ పౌరసరఫరాల శాఖల అధికారులతో, జాయింట్ కలెక్టర్ తోను మాట్లాడి రెండు రోజుల్లోగా ధాన్యమంతా కొనుగోలు చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒకచోట అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచిపోవడం కొట్టుకుపోవడం మొలకలు రావడం జరుగుతుంది. 25 రోజులుగా గన్నీబ్యాగ్స్, సుతిల్ తాళ్లు, హమాలీలు, ట్రాన్స్పోర్ట్ చివరికి తార్పాలాలు లేక ఐకెపి సెంటర్లో రైతులు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఏదులాబాదులో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారు. ఏప్రిల్ 15వ తారీకు కోసిన పంటను ఇంతవరకు కొనుగోలు చేయలేదు. ఎండాకాలంలో రెండు రోజుల్లో ధాన్యం పూర్తిగా ఎండుతుంది. సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల వర్షానికి తడిచి వడ్లు మొలకలు వచ్చాయి, రంగు మారాయి. మహిళలు పిల్లలు మగవారు 25 రోజులుగా ఇక్కడే ఉంటున్నారు. ఆరుగాలం పండించిన పంట తన కళ్ళముందే తడిచినప్పుడు నీళ్ల పాలైనప్పుడు, నేల పాలైనప్పుడు వారి గోస, కన్నీళ్లు వర్ణనాతీతంగా ఉందన్నారు. ధాన్యం ఇక్కడికి తెచ్చిన తర్వాత మూడుసార్లు తడిసినయ్ మూడుసార్లు ఎండినవి. మొలకలు వచ్చాయని రైతులు ఏడుస్తున్నారు. ఎక్కడో పోయి మేమే అమ్ముకునే వాళ్ళం ప్రభుత్వాన్ని నమ్ముకుంటే ఇంత దారుణంగా ఉంది అని రైతులు ఏడుస్తున్నారు. మిల్లర్లు 48 గంటలు వెయిటింగ్ పెట్టి.. తాలు ఎక్కువ ఉందని మాయిశ్చర్ ఉందని.. 40 కేజీల బస్తాకు నాలుగు కేజీలు కోత పెడుతున్నారు. మేము తిడితేనేమో తిట్టామని మా మీద ఎదురు దాడి చేస్తున్నారు. మాట్లాడితేనేమో విమర్శిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. తిట్టడానికి విమర్శించడానికి రాలేదు. రైతులు పడుతున్న ఇబ్బందుల్ని దూరం చేసే బాధ్యత ఒక ఎంపీగా ఉందని ఇక్కడికి వచ్చాను. రాజకీయాలు చేయడానికి ఇక్కడికి రాలేదు. ఇన్ని వార్తలొచ్చినా ఎందుకు స్పందించడం లేదు ఈ సమస్యను ఎందుకు అధిగమించలేకపోతున్నారు. 500 రూపాయల బోనస్ దేవోడెరుగు కానీ ఉన్న ఓట్లు కూడా కొనక పండిన పంటలో 10 శాతం 20 శాతం నీళ్లపాలై మొలకెత్తి మిల్లుల దగ్గర ప్రతి పరిస్థితి వస్తే ఎలా అని ప్రశ్నించారు. రైతులు ఎక్కడ కూడా ప్రశాంతంగా లేరు సుఖంగా సంతోషంగా లేరు. రైతులు ఏడుస్తున్నారు, కన్నీళ్లు పెడుతున్నారు. మీ మనుషులను పంపించు ఎంక్వయిరీ చేయించు. మేము రాజకీయాల కోసం మాట్లాడుతున్నామా నిజమా ఎంక్వయిరీ చేసుకో ఘట్కేసర్ మండలంలో మీ పార్టీ నాయకులు కూడా ఉంటారు వారి దగ్గర నుంచైనా రిపోర్ట్ తెప్పించుకో. ముఖ్యమంత్రి భూమి మీదకి రండి.. ఈ సమస్యను వెంటనే పరిశీలించి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో కొనుగోలు చేయించాలి. గతంలో 6 మిల్లులు అలకేట్ చేశారు కానీ ఈసారి రెండు మిల్లులే కేటాయించారు. మరొకసారి చెవ్తున్నా నేను తిట్టడానికి విమర్శించడానికి దుమ్మెత్తి పోవడానికి రాలేదు. రైతులు దుమ్మెత్తి ఎత్తిపోస్తున్నారు. కన్నీరు పెడుతున్నారు. రైతులు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదు గుర్తు పెట్టుకోండి అని అన్నారు.



# బంగాళాఖాతంలో భారీ తుపాన్..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నైరుతీ రుతుపవనాలు జోరుమీదున్నాయి. నైరుతీ రుతుపవనాలు దూసుకువచ్చేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని భారత వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇప్పుడు నైరుతీ రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాతాలకు రానున్నాయి. అలాగే శ్రీలంక కింద ప్రాంతం, మాల్దీవులు, బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్రం అంతటా నైరుతీ రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఇవి మధ్య బంగాళాకాతంలోకి కూడా వస్తాయని ఐఎండీ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఒక ఆవర్తనం ఉండటంతో మేఘాలు సముద్ర మట్టం నుంచి 3.1 కిలోమీటర్ల ఎత్తులో మొదలై...5.8కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నాయి. అలాగే మరో ఆవర్తనం..మధ్య బంగాళాఖాతంలో ఏర్పడింది. ఇది కోస్తాంధ్రకు దగ్గరలోనే ఉంది. దీని వల్ల సముద్ర మట్టం నుంచి 1.5కిలోమీటర్ల ఎత్తులో మేఘాలు, గాలులు గుండ్రంగా తిరుగుతున్నాయి. ఈ ఆవర్తనం త్వరలో అల్పపీడనంగా మారి తర్వాత తుపానుగా మారుతుందని అంచనా వేస్తున్నారు. దీనికి ఆరైడి శక్తి అనే పేరును కూడా పెట్టారు. ఈ శక్తి తుపాన్ వచ్చే రెండు వారాలపాటూ ప్రభావం చూపిస్తుందని అంచనా వేసింది. ఇక వచ్చే వారం రోజులపాటు ఏపీ, తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురుస్తాయి. ఉరుములు, మెరువులు, పిడుగులు పడతాయి.పిడుగుల శబ్దం చాలా ఎక్కువగా ఉంటుంది.గాలి వేగం గంటకు 30 నుంచి 50కిలోమీటర్లు ఉంటుంది. నేడు తెలుగు రాష్ట్రాల్లో గాలుల వేగం ఎక్కువగా ఉంటుంది. గంటకు 50 నుంచి 60కిలోమీటర్లు ఒక్కోసారి గంటకు 70 కిలోమీటర్ల వరకు ఉంటుందని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో 19, 20 తేదీల్లో కూడా భయంకర ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ తెలిపింది. ఇక ఇటు తెలంగాణలో రోజంతా మేఘాలు పరుగులు పెడుతుంటాయి. సాయంత్రం4 తర్వాత వాతావరణం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉంది. తర్వాత వర్షం మొదలవుతుంది. హైదరాబాద్ సహా తెలంగాణలోని 80శాతం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుంది.

# దేశానికి మహిళలు ఆదర్శం

● మహిళా శక్తి దేశానికి అండ ● మహిళా సంఘాలకు ప్రోత్సాహం ● రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోంది ● కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః దేశాన్ని గెలిపించిన శక్తి .. మహిళలదని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినవుడు, 1971లో పాకిస్థాన్తో యుద్ధం జరిగిన సమయంలోనూ ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు. శనివారం జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్లో వి హబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంతడ్డి ప్రసంగించారు.

మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని ముఖ్యమంత్రి రేవంతడ్డి చెప్పారు. దేశానికి మహిళలు ఆదర్శం మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్దని ముఖ్యమంత్రి రేవంతడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం రేవంతడ్డి తెలిపారు. విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్ను కేటాయించాం. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం.

స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరుతున్నా. మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తాం అని సీఎం రేవంతడ్డి తెలిపారు. దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లోని మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యంఅని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు.

# భూభారతి భేష్

మంత్రి పొంగులేటికి అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి భేష్ అని నర్సాపూర్ నియోజకవర్గంలోని కౌడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి శ్రీనివాస రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ధరణిని తొలగించి భూభారతి అనే ఫోర్టల్ ను ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా రెవెన్యూ, హౌసింగ్ బోర్డ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ భూభారతి గురించి సదస్సుల ద్వారా వివరిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిలిపిచెడు మండలం భూభారతి అవగాహన సదస్సుకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విచ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు పెద్ద ఎత్తున హాజరై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కౌడిపల్లి మండల అధ్యక్షులు పట్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో ఎంతో మంది నిరుపేదల భూములను బడా పెట్టుబడిదారులు లాగేసుకుని ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఉపయోగపడు విధంగా భూభారతి ప్రవేశపెట్టిందని దీని మూలంగా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

# తల్లిదండ్రులు లేని పిల్లలంతా ప్రభుత్వ బిడ్డలే

● అనాధ పిల్లలకు ఆరోగ్య రక్షణ కల్పిస్తాం

● శిశువిహార్లో అనాధ చిన్నారులకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందజేసిన మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః ఇందిరమ్మ ప్రజాపాలనలో అందరికీ ఆరోగ్య రక్షణ కల్పిస్తామని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) స్పష్టం చేశారు. శనివారం శిశువిహార్లో అనాధ చిన్నారులకు ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డులను మంత్రి పొన్నం ప్రభాకర్తో కలిసి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అనాధ చిన్నారులకు సంరక్షణతో పాటు ఆరోగ్య భద్రత కలిగించే విధంగా ఆరోగ్యశ్రీ కార్డులను అందజేయడం చాలా సంతోషంగా ఉంది అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వడం ఒక విప్లవాత్మకమైన నిర్ణయం. ఈ నిర్ణయంతో కుటుంబం లేదని బాధను తీస్తున్నాం. తల్లిదండ్రులు లేని పిల్లలంతా ప్రభుత్వ బిడ్డలే. అనాధ చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులను వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకున్నానము. ప్రభుత్వము అధికారులు తల్లిదండ్రులుగా ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్నాము. తల్లిదండ్రులను కోల్పోయి ఎవరు ఆసరాగా లేనప్పుడు శిశు సంక్షేమ శాఖ జిల్లా యంత్రాంగాలు చిన్నారులను చేరదీస్తున్నాయి. చిన్నారులను ఆదరించడం మన బాధ్యత. తల్లిదండ్రులు లేని లోటును తీర్చి వాళ్ళు ఎదిగే విధంగా మానసిక ధైర్యాన్ని కల్పిస్తుంది మన ప్రభుత్వం. మీకు తోడుగా ప్రభుత్వం ఉంటుంది. ఎవరు లేరని నిరాశాన్ని లోను కావద్దు. పలు కారణాల రీత్యా తల్లిదండ్రులను కోల్పోతాము. అందులో మన ప్రమేయం ఉండదు. విషాదకరమైన ఘటనలు మన మీద రుద్దబడతాయి. అయినా వెనకడుగు వేయకుండా ధైర్యంతో ముందడుగు వేయాలి. పాటలు ఆటలు చదువులో ఆగ్రభాగంలో ఉండాలి ఆదర్శంగా నిలవాలి. మీమ్మల్ని ఉన్నత స్థానం స్థానంలో కూర్చోబెట్టడమే మా ప్రభుత్వ లక్ష్యం. మొదటి సారిగా హైదరాబాదులో 2200 మంది అనాధలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను అందజేస్తున్నాం దీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేస్తాము. అనాధలమనీ చింతించాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు కొండంత అండగా ఉంది. అతిపెద్ద వ్యవస్థ అయినా ప్రభుత్వమే మీ కుటుంబం. రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా అసారా లేని పిల్లలను చేర దియాలి. అనాధ పిల్లల సంరక్షణ చేస్తే నెలకు రూ.4500 ఇస్తాము. మీ సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇస్తున్నామని మంత్రి సీతక్క తెలియజేశారు. అనంతరం అనాధ చిన్నారులతో కలిసి భోజనం చేసిన మంత్రులు సీతక్క పొన్నం ప్రభాకర్, ఇతర ప్రముఖులు

ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లపై సీతక్క సీమీక్ష

రాష్ట్ర సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పిసిసిఎఫ్ డాక్టర్ జి సువర్ణ, ములుగు, మహబూబాబాద్ డి ఎఫ్ ఓ లు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్ఓఎఫ్ఆర్ చట్టం అడ్డు కాదని గుర్తు చేసిన మంత్రి సీతక్క అందుకే అటవీ అభయారణ్య చట్టాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని ఆదేశాలు. ఏజెన్సీ ఏరియాల్లో దేవాదుల వంటి ప్రాజెక్టులు నిర్మించినప్పుడు, తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ప్రజల అవసరం మేరకు రోడ్లు నిర్మించడంలో అభ్యంతరాలు ఎందుకని అటవీ శాఖ అధికారులను ప్రశ్నించిన మంత్రి సీతక్క. దుబ్బగూడం, కొండపర్తి వంటి గ్రామాలకు రహదారులు లేకపోవడం వల్ల కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని చెప్పిన మంత్రి అందుకే నిబంధనల పేర ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని సూచించిన మంత్రి సీతక్క. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టేందుకు కాంట్రాక్టులు ముందుకు రావడం లేదనీ గుర్తు చేసిన సీతక్క. అటవీశాఖ అధికారులు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఐటిడిఏ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కనీస రహదారి సదుపాయాలు కల్పించాలని సూచించిన మంత్రి సీతక్క.

# మెట్రో చార్జీలు ఉపసంహరించుకోవాలి



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః గ్రేటర్ నగరంలో మెట్రో రైలు ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ పరిధిలోని 11 మంది బీఆర్ఎస్ శాసనసభ్యులు నేడు ఈ లేఖను సీఎంకు పంపించారు. చార్జీల పెంపు నగరవాసులపై, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ లేఖలో, బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన మెట్రో రైలు సేవలను లక్షలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు తమ ప్రధాన రవాణా మార్గంగా వినియోగిస్తున్నారని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో టికెట్ ధరలను పెంచాలని చూడటం వల్ల, నిత్యం ప్రయాణించే వారిపై ఇది పెనుభారంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెట్రోల్, నిత్యావసరాల ధరల పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజలపై ఈ పెంపు మరింత భారం వేస్తుందని అన్నారు. టికెట్ ధరలను రూ.10 నుంచి రూ.20 వరకు పెంచితే, ఒక సాధారణ ప్రయాణికుడి నెలవారీ ఖర్చు కనీసం రూ.500 నుంచి రూ.600 వరకు పెరుగుతుందని, ఇది కుటుంబ బడ్జెట్ను దెబ్బతీస్తుందని వివరించారు.

ప్రజా రవాణా వ్యవస్థల ప్రాథమిక ఉద్దేశం ప్రజలకు చవకైన, వేగవంతమైన, నమ్మకమైన సేవలు అందించడమేనని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ప్రజా రవాణా వ్యవస్థను దెబ్బతీసేలా ఉందని ఎమ్మెల్యేలు ఆరోపించారు.

# బీసీల చైతన్యంకు గ్రామ పర్యటనలు

● మన ఆలోచన నేతృత్వంలో గ్రామస్థాయి పర్యటన

● బీసీలు ఉద్యమంపై అవగాహన కల్పించేందుకే

● మన ఆలోచన సాధన సమితి అధ్యక్షుడు కటకం నర్సింగరావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ కులాలలో చైతన్యం తీసుకురావడానికి మన ఆలోచన సాధన సమితి. (మాస్) గ్రామల బాట పట్టింది. గ్రామ బాట కార్యక్రమంలో భాగంగా, గ్రామాలలో బీసీలను చైతన్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. మన మన ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు మాట్లాడుతూ బీసీ ఉద్యమం గ్రామస్థాయి లో అవగాహన తీసుకొచ్చే కార్యక్రమంలో భాగంగా మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ పర్యటన నిర్వహిస్తున్నమన్నారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత బీసీలకు జరిగిన అ న్యాయం గ్రామస్థాయిలో ప్రజలకు వివరించడమే ప్రధాన లక్ష్యంగా గ్రామ పర్యటన కొనసాగుతుందని తెలిపారు. వేసవి కలంలో సైతం దేవరకొండ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రం, యాచారం మండల కేంద్రం, దేవరకొండ అసెంబ్లీ కేంద్రం, చింతపల్లి, మాల్ లో మన ఆలోచన సాధన సమితి సభ్యులు పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి ముఖ్య సభ్యులు నక్క కాశీనాథ్ నేత, పెద్దపూర బ్రహ్మయ్య రజక మన ఆలోచన సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగ ప్రకటనలకు కసరత్తు

● ఎస్సీ వర్గీకరణ ఆధారంగా సవరణ ప్రతిపాదనల స్వీకరణ ● త్వరలో 20 వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు!



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీకి పరిపాలన కసరత్తు మొదలైంది. కీలకమైన ఎస్సీ వర్గీకరణ పూర్తికావడంతో వీలైనంత త్వరగా నోటిఫికేషన్ల జారీకి ప్రభుత్వం, నియామక సంస్థలు కార్యాచరణ చేపట్టాయి. 2024-25 ఏడాదికి ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం జారీ చేసిన జాబ్ క్యాలెండర్కు అనుగుణంగా అప్పటికే ప్రభుత్వం గుర్తించి, పంపించిన ప్రతిపాదనల్లో మార్పుచేర్పులు జరుగుతున్నాయి. ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా రోస్టర్ ప్రకారం ఖాళీల వివరాలు తెప్పించుకుని, ఉద్యోగాలను భర్తీచేసేందుకు సవరణ క్యాలెండర్ జారీ చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నాయి. త్వరలో 20 వేలకు పైగా పోస్టులతో ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశాలున్నట్లు సమాచారం.

బ్యాక్లాగ్ పోస్టులు కూడా..

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఏటా క్యాలెండర్ ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 2024-25 ఏడాదికి ఉద్యోగ క్యాలెండర్ జారీ చేసింది. దాని ప్రకారం ఉద్యోగ ప్రకటనలు జారీ చేసేందుకు ప్రభుత్వ విభాగాలు ఖాళీలను గుర్తించి టీజీపీఎస్సీ, ఇతర నియామక సంస్థలకు ప్రతిపాదనలు పంపించాయి. అది అమలు చేయనున్న సమయంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఎస్సీల్లోని ఉపకులాలకు న్యాయం జరిగేందుకు వీలుగా వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేవరకు కొత్త నోటిఫికేషన్లు జారీ చేయబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో గత సెప్టెంబరు నుంచి షెడ్యూలు ప్రకారం వెలువడాల్సిన నియామక ప్రకటనలు నిలిచిపోయాయి. ఏప్రిల్ 14న వర్గీకరణ అమల్లోకి రావడంతో ప్రభుత్వ విభాగాలు ఖాళీల గుర్తింపు ప్రక్రియ మొదలుపెట్టాయి. గతంలో ఇచ్చిన ప్రతిపాదనలు సవరించి పంపించాలని ఇప్పటికే టీజీపీఎస్సీ సంబంధిత విభాగాలకు లేఖలు రాసింది. ఈ మేరకు ప్రభుత్వ విభాగాలు ఎస్సీ ఉపకులాల గ్రూవుల ఆధారంగా సవరణ ప్రతిపాదనలు పంపిస్తున్నాయి. జాబ్క్యాలెండర్లో పేర్కొన్న కేటగిరీల వారీగా గ్రూప్స్, ఉపాధ్యాయ, పోలీసు, విద్యుత్తు, గురుకుల, వైద్య నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు జారీ చేయనుంది. బ్యాక్లాగ్గా మారిన ఉద్యోగాలను కలిపి నోటిఫికేషన్లు ఇవ్వాలని యోచిస్తోంది. గ్రూప్స్తోపాటు ఇంజినీరింగ్, గురుకుల, టీచర్ ఉద్యోగాలు రానున్నాయి. ఆర్టీసీ, వైద్య విభాగాల పరిధిలోనే దాదావు 10 వేల వరకు పోస్టులు ఉంటాయని అంచనా. ప్రభుత్వ విభాగాలు, విద్యుత్తు సంస్థల్లోని ఇంజినీరింగ్ విభాగాల్లోనూ 2-3 వేల వరకు ఖాళీలు ఉన్నట్లు సమాచారం. గురుకుల నియామకాల్లో దాదావు 2 వేల పోస్టులు బ్యాక్లాగ్గా ఉన్నట్లు తెలిసింది.

# పోలీస్ ప్రతిష్ట పెంచాలి

● పోలీస్ సిబ్బంది ఉత్తమంగా పనిచేయాలి

● డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పోలీసు సిబ్బంది ఎవరికివారు ఉత్తమ సేవలందించినట్లయితే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో రాష్ట్ర డిజిపి శనివారం నాడు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో మాట్లాడుతూ.... పోలీసు సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న చట్టాలను తప్పనిసరిగా అమలు చేస్తూ తమకు తాము ఎదగాలని సూచించారు. తద్వారా పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర పోలీస్ కు దేశంలో మంచి పేరు ఉందని, ఆ పేరు నిలువుకునేందుకు పోలీస్ సిబ్బంది పనిచేయాలన్నారు. నాలుగు అంశాల్లో దృాఎష్టి పెట్టడం ద్వారా సిబ్బంది పోలీస్ శాఖలో ఉన్నత స్థానాన్ని చేరుకోవచ్చు అన్నారు. ప్రజలకు పోలీస్ సేవలు అందించడం, ఉత్తమ సేవలు కల్పించడం, మెరుగైన సేవలను కొనసాగించడం, పోలీస్ సేవలను అత్యుత్తమ స్థాయిలో ప్రదర్శించడం నాలుగు అంశాలను దృాఎష్టిలో పెట్టుకొని పోలీస్ సిబ్బంది పనిచేయడం ద్వారా ప్రజల అభిమానాన్ని పొందవచ్చు అని తన అనుభవాలను వివరించారు. బ్రిటిష్ కాలంలో ప్రారంభమైన పోలీసింగ్ కు 165 సంవత్సరాలు పూర్తయ్యాయని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత పోలీసు సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఆ దిశగా కృాఎషి చేయాలని తద్వారా ప్రజలతో పాటు సిబ్బంది కుటుంబ సభ్యులు కూడా పోలీస్ అధికారులను చూసి గర్వపడతారని అన్నారు. ప్రజలలో పోలీసు విధుల పట్ల అవగాహన పెరిగిందని దానికి అనుగుణంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. క్రిమినల్ జస్టిస్ సిస్టం ప్రకారం నేరం చేసే వారికి శిక్ష పడే విధంగా పనిచేయాలని ఆ విధంగా నేరాలు అరికట్ట వచ్చని, సాంకేతికతతో పాటు ఇతర ఆధారాలను వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ విధులలో భాగంగా ఇతర దేశాలకు పర్యటించినప్పుడు న్యూయార్క్ పోలీసు భవనాన్ని చూసినప్పుడు తమ రాష్ట్రానికి కూడా న్యూయార్క్ పోలీసులు వచ్చే విధంగా పనిచేయాలని అనుకున్నానని, కమాండ్ కంట్రోల్ సెంటర్ కు న్యూయార్క్ పోలీసులు వచ్చి తాను అన్న మాటలు గుర్తు చేశారని, తెలంగాణ పోలీస్ శాఖలో పనిచేయడం గర్వించదగ్గ విషయమని డిజిపి అన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను ఉత్పత్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతల ఏఐజి రమణకుమార్, డి.ఎస్.పి సత్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# వర్షాకాలం ముందు డ్రైనేజీ సమస్యలపై ముందస్తు ప్రణాళికలు

● ట్రాఫిక్ ఇబ్బందుల నివారణకు ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణాలు

● జనాభా గణనతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ● ఇంజనీరింగ్, శానిటేషన్, లైటింగ్, వ్యర్థ నిర్వహణపై సమీక్ష

● జీహెచ్ఎంసీ యాప్ ద్వారా ప్రజలు సమస్యలు తెలియజేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు కావాల్సిన భూసేకరణ పక్రియను వేగవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై అధికారులతో కలిసి మంత్రి సమీక్షించారు.నగరంలో వివిధ పథకాల ద్వారా మౌలిక వసతులు చేపట్టిన రోడ్లు, ఫ్లై ఓవర్, ముంపు నివారణకు చేస్తున ఎస్ ఎన్ డి పి, ఎస్ ఆర్ డి పి, హెచ్ సిటీ, వీధి లైట్లు, శానిటేషన్, సాలిడ్ వెస్ట్ నిర్వహణ పై మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆర్.వి కర్ణన్, జోనల్ కమిషనర్లు, సి ఈ లు ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎస్.ఆర్.డి.పి లో చేపట్టిన అసంపూర్తి పనులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఫలక్ నూమా ఆర్ ఓ బి పనులను జులై వరకు, శాస్త్రి పురం ఆర్ ఓ బి ఆగస్టు వరకు పూర్తి చేయాలని ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు. శిల్ప లే ఔట్ రెండో దశ పనులు పూర్తయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉందని ప్రాజెక్టు సి ఈ భాస్కర్ రెడ్డి మంత్రికి వివరించారు. హెచ్ సిటీ ద్వారా మంజూరైన పనులు యుద్ధ ప్రతిపాదన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. టెండర్ పక్రియ అగ్రిమెంట్ పూర్తయిన వెంటనే పనులు చేపట్టాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. పూడిక తీత పనులు వెనువెంటనే చేపట్టి వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో వాటర్ లాగింగ్ పాయింట్ ల వద్ద నీటి నిలువ కుండా మాన్సూన్ ఎమర్జెన్సీ బృాఎందాలు ప్రధాన రోడ్డు మీద కాకుండా అంతర్గత రోడ్ల పైన కూడా నిలిచే అవకాశం ఉన్నందున అక్కడ కూడా మొబైల్ స్టాటిక్ బృాఎందాలను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన కాలనీలో శానిటేషన్ పై దృాఎష్టి సారించాలని, అవసరమైతే శానిటేషన్ వర్కర్ లను ఏర్పాటు చేయాలన్నారు.

జవహర్ నగర్ డంప్ యార్డ్ పై భారం పడుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ డంప్ యార్డు ఏర్పాటుకు స్థలాలు అవసరమని శానిటేషన్ అడిషనల్ కమీషనర్ మంత్రిని కోరగా రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ లకు ట్రిబుల్ ఆర్ కు స్థల సేకరణ చేస్తున్న నేపథ్యంలో డంప్ యార్డు కోసం స్థల సేకరణ కు చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ ప్రత్యేకంగా పంపించిన తనకు తెలియజేస్తే ప్రభుత్వం ద్వారా కృాఎషిచేస్తానన్నారు. చెత్త కనపడినా, వీధి లైట్లు వెలగ పోయిన బాధ్యుల పై చర్యలు తప్పవని ఈ విషయంలో బాధ్యత వ్యవహరించని వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్ట్రీట్ లైట్ వచ్చిన పిర్యాదులను పరిష్కారానికి కృాఎషి చేస్తున్నట్టు పరిష్కారంలో కొంత జాప్యం జరుగుతున్న దాని ఇక నుండి వీధి లైట్స్ పై వచ్చిన పిర్యాదులు రోజు వారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నటున్నట్లు అడిషనల్ కమిషనర్ మంత్రి కి వివరించారు. మధ్యాహ్నం పూట వీధి లైట్స్ వెలగ కుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కాంట్రాక్టర్ టెండర్ పూర్తయిన నందున వారి సబ్ కాంట్రాక్టర్ లకు రెండు నెలలు పొడిగించమని వీధి లైట్స్ , సామాగ్రి కొనుగోలుకు జోనల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు కమిషనర్ ఆర్ వి కర్ణన్ మంత్రి కి వివరించారు. ఎస్ ఎన్ డి పి మొదటి దశలో చేపట్టిన బాల పనులు 90 శాతం పూర్తికాగా ఈ పనులతో 150 కాలనీ ముంపు ప్రమాద నివారణ అయినట్లు డిప్యూటీ సి ఈ వివరించారు.వర్ష కాలంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు చర్యకువతీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నగరంలో సుందరీ కరణ పనుల పూర్తి చేయాలని స్లమ్ ఏరియాలో కూడా అవసరమైన ప్రదేశాలలో చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, వీటి కోసం ప్రభుత్వం తరవున జీహెచ్ఎంసీకి అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని వెల్లడించారు. ఇంజనీరింగ్, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, వేస్ట్ మేనేజ్మెంట్ అంశాలపై సమీక్ష జరిపి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. తెలంగాణ జనాభాలో సుమారు 30 శాతం మంది హైదరాబాద్ నగరంలో నివసిస్తున్నందున, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి ఒక్కరికి సౌకర్యవంతమైన జీవనం కల్పించే దిశగా అధికారులు ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన సిబ్బందిని పెంచి, శానిటేషన్ కార్యకలాపాల్లో వేగం తీసుకురావాలని ఆదేశించారు.

ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాల మీద దృాఎష్టి పెట్టి, సన్న బియ్యం పంపిణీ, ప్రతి ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. జీహెచ్ఎంసీ అధికారుల పనితీరు మెరుగుపరచాలని, ప్రతి సమస్యను సమయోచితంగా పరిష్కరించేలా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే జీహెచ్ఎంసీ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం హైదరాబాద్ను పారిశుధ్యం, మౌలిక సదుపాయాల పరంగా ముందంజలో ఉంచడమేనని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆర్.వి కర్ణన్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, వెంకన్న, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, ప్రాజెక్టు సిఈ భాస్కర్ రెడ్డి, మెయింటేన్స్ సి ఈ సహదేవ్ రత్నాకర్, సి సి పి శ్రీనివాస్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రామ్ నాయక్, ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ప్రాజక్టు మెయింటేన్ ఎస్ ఈ లు, ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
ఉప్పల్ సర్కిల్ - 2, ఉప్పల్
'ఇ' ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.02/EEC-3/UPL/GHMC/2025-26, తేది: 17-05-2025
పని పేరు: 1 పని కోసం "ఉప్పల్ సర్కిల్, HMDA ఉప్పల్ భగాయత్ లేఅవుట్ ఫేజ్-I & II లో పారిశుద్ధ్య కార్మికులను (21 మంది కార్మికులు + 1 సూపర్వైజర్లు) నియమించడం." అంచనా వ్యయం : 37.29 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 19-05-2025 మ॥ 12.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ వి. హరిలాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ డివిజన్ నెం. 2, GHMC. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం॥- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-2, ఉప్పల్, GHMC
DIPR.RO.No.2030-PP/CL/Advt/1/2025-26 , Dt: 17-05-2025

## చైనాది కుక్కతోక

భారత్ తో స్నేహాన్ని కోరుకున్నట్టు నటించిన చైనా, అమెరికా మద్దతు రాగానే తన బుద్ధిని చూపించింది. చైనా ఇటీవల అరుణాచల్ ప్రదేశ్లోని 27 ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టడం ద్వారా భారతదేశ సార్వభౌమత్వాన్ని సవాలు చేసింది. భారత ప్రభుత్వం ఈ చర్యలను తీవ్రంగా ఖండించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రంధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, "చైనా అరుణాచల్ ప్రదేశ్లోని ప్రాంతాలకు పేర్లు మార్చడం ద్వారా రాష్ట్ర స్థితిని మార్చలేరు. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి అంతర్భాగం" అని స్పష్టం చేశారు. ఈ చర్యలు చైనా యొక్క దౌత్య వ్యూహంలో భాగంగా భావించబడుతున్నాయి. చైనా గతంలో కూడా 2017, 2021, 2023 సంవత్సరాలలో ఇలాంటి ప్రయ త్నాలు చేసింది. ప్రతి సారి భారత ప్రభుత్వం ఈ చర్యలను ఖండించింది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, "మీ ఇంటికి నేను పేరు మార్చితే, అది నా ఇల్లవుతుందా?" అని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల ఇటీవలి కాలంలో, చైనా అరుణాచల్ ప్రదేశ్లోని ప్రాంతాలకు పేర్లు మార్చడం ఐదోసారి జరిగింది. భారత ప్రభుత్వం ఈ చర్యలను "అవాస్తవమైన, హేతుబద్ధత లేని ప్రయత్నాలు"గా పిలిచి, "ఈ రకమైన పనులు అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి విడదీయలేని భాగం అనే వాస్తవాన్ని మార్చలేవు" అని స్పష్టంగా పేర్కొంది.

విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రంధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, చైనా ఇటీవలి చర్యలను ఖండిస్తూ %-% "బీజింగ్, అరుణాచల్ ప్రదేశ్లోని ప్రాంతాలకు పేర్లు పెట్టే తన విఫలమైన, అర్థరహిత ప్రయత్నాలను కొనసాగిస్తోంది. మా స్థిరమైన సిద్ధాంతపరమైన స్థితిగతుల ప్రకారం, ఇటువంటి ప్రయత్నాలను మేము సంపూర్ణంగా తిరస్కరిస్తాము. ఇష్టానుసారంగా పేర్లు మార్చడం వలన వాస్తవాలు మారవు. అరుణాచల్ ప్రదేశ్ గతంలోనూ భారతదేశానికి భాగం, ఇప్పుడూ అలాగే, భవిష్యత్తులో కూడా అంతే." అని వ్యాఖ్యానించారు. చైనా అరుణాచల్ ప్రదేశ్ను "జాంగ్నాన్" అని పిలుస్తూ దాన్ని దక్షిణ టిబెట్లో భాగమని పేర్కొంటూ 2017లో ఈ పేర్ల మార్పు కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. 2017లో 6 ప్రాంతాలకు, 2021లో 15, 2023లో 11, 2024 మార్చిలో మరో 30 ప్రాంతాలకు పేర్లు మార్చింది. ఈ చర్యలు చైనా అరుణా చల్ ప్రదేశ్పై తన హక్కును నాటి హక్కుగా ప్రకటించేందుకు చేసిన ప్రయత్నం గా భావించబడుతున్నాయి. భారత ప్రభుత్వం ఈ చర్యలను అన్నింటినీ ఖండిస్తూ, ఇవి పూర్తిగా చట్టబద్ధతలేని చర్యలని స్పష్టం చేసింది. వ్యవహారం పై పరిచయమున్న ఒక బహిరంగంగా మాట్లాడని అధికారి మాట్లాడుతూ %-% "ఇటీవలి పేర్ల జాబితా రెండు దేశాల మధ్య గల సంబంధాలను పునర్నిర్మించుకునే సంక్లిష్ట సమయంలో వచ్చింది" అని తెలిపారు.

2020లోలడాఖ్లోని గల్వాన్ లోయలో జరిగిన ఘోరసైనిక ఘర్షణలో 20 మంది భారత జవాన్లు, కనీసం 4 మంది చైనా సైనికులు మరణించిన తర్వాత, రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు గత ఆరు దశాబ్దాలలో క్షీణిస్తూ ఉన్నాయి. ఇటీవలే భారత–చైనా ప్రభుత్వాలు నాలుగేళ్ల విరామం తర్వాత కైలాస మానస సరోవర్ యాత్ర పునఃప్రారంభంపై అంగీకరించాయి, అలాగే విశ్వాస నిర్మాణ చర్యలపై కూడా పని చేస్తున్నాయి. అంతేకాక, ఇటీవల భారత్ చేపట్టిన "ఆపరేషన్ సింధూర్"కు ప్రతిస్పందనగా పాకిస్తాన్ చేసిన ప్రత్యుత్తర దాడుల సమయంలో చైనా పాకిస్తాన్కు సైనిక మద్దతు ఇవ్వడం భారతదేశం గమనించింది. ఈ వ్యవహారాన్ని ఖండిస్తూ విదేశాంగ మంత్రిత్వ శాఖ మరోసారి స్పష్టంగా పేర్కొంది – "అరుణాచల్ ప్రదేశ్ గతంలోనూ, ప్రస్తుతం కూడా, భవిష్యత్తులోనూ భారతదేశానికి విడదీయలేని భాగంగా ఉంటుంది". చైనా తీసుకున్న ఈ చర్యలు నిస్సారమైన, వ్యర్థమైన ప్రయత్నాలే అని భారత ప్రభుత్వం ఘాటుగా పేర్కొంది. అసలు సమస్య ఏంటంటే, ఈ పేర్ల మార్పు చేయడం ద్వారా చైనా ఒక విధమైన రాజకీయ దృఢత్వాన్ని చూపిస్తుంది. మానవ మేధస్సును వాడి గణాంకాలు, చారిత్రక ఆధారాలు, భూగోళిక సమాచారాలు మార్చడం ద్వారా ఒక ప్రాంతం మీద తన హక్కును నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఇది భౌతిక స్థితిగతులను మార్చలేకపోయినా, చైనా ప్రపంచానికి, స్థానిక ప్రజలకు మరియు అంతర్జాతీయ సమాజానికి తాను దానిపై అధికారం ఉన్నట్లు భావింపజేస్తోంది. ఈ పరిణామం భౌగోళికంగా భారతదేశ సరిహద్దులలో చైనా ఆధిపత్యం వృద్ధికి దారి తీస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతం భౌగోళిక దృష్ట్యా చాలా ముఖ్యమైన ప్రాంతం. ఇది భారతదేశానికి తూర్పు వైపున సరిహద్దు, పర్వతాల మధ్య సౌకర్యకరమైన మార్గాలు, వనరులు, జలసంపదలు కలిగి ఉంది. చైనా పేర్ల మార్పుల ద్వారా ఈ ప్రాంతంలో తన సాంస్కృతిక, భౌగోళిక హక్కులను జాహీర్ చేసుకుంటూ, భారతదేశంపై మానసిక, రాజకీయ ప్రభావం చూపడానికి ప్రయత్నిస్తోంది.

ఈ పరిణామం ద్వారా భారతదేశ సరిహద్దు ప్రాంతాల్లో ప్రజల భద్రత, స్థిరత్వం ప్రభావితమవుతుంది. భద్రతా దృష్ట్యా, చైనా సైనిక ప్రభావం వృద్ధి చెందడంతో, స్థానిక జనసామాన్యులు, అధికారులు భయంతో ఉంటారు. ఇది సరిహద్దు ప్రాంతాలలో అభివృద్ధి పనులు నిలిచిపోవడం, సాధారణ జీవనశైలి తగ్గిపోవడం వంటి అనేక సమస్యలకు దారి తీస్తుంది. చైనా తన సరిహద్దు ప్రాంతాలను 'తమ' భాగంగా ప్రకటించి, భారతదేశం దృష్టిలో సరిహద్దు సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తోంది. అంతేకాదు, ప్రపంచ సాంఘిక, రాజకీయ వేదికలపై భారతదేశంపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తోంది. పేర్ల మార్పు చిన్న విషయంగా కనిపించినా, ఇది ఒక రకంగా చూస్తే చైనా రాజకీయ వ్యూహం. భౌగోళిక దృష్ట్యా బలమైన సార్ధకత లేకపోయినా, చైనా ఈ చర్యల ద్వారా భారతదేశానికి మరియు ప్రపంచానికి తన బలాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తుంది.

భారతదేశం ఈ దాడికి ప్రతిస్పందనగా ఒకవైపు సరిహద్దు భద్రత పెంచాలి, మరోవైపు దౌత్య రంగంలో చైనా ప్రయత్నాలను కట్టడించాలి. భారత ప్రభుత్వం ఇప్పటికే ఈ రంగంలో పలు చర్యలు చేపట్టింది. భారత సైన్యం సరిహద్దు దగ్గర ఎక్కువ సైనిక శక్తిని పంపి, సాంకేతిక పరికరాలతో సరైన పర్యవేక్షణను కల్పిస్తోంది. అధునాతన డ్రోన్లు, సెన్సార్ వ్యవస్థలు ఏర్పాటు చేయడం వల్ల చైనా సైన్యం చర్యలను ముందుగా గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవచ్చు. అరుణాచల్ ప్రదేశ్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు మంచి జీవనోపాధి, శ్రామిక అవకాశాలు కల్పించాలి. ఇది చైనా హక్కుల ప్రవర్తనను కొంతమేర తగ్గించే సామర్థ్యం కల్పిస్తుంది. భారతదేశం అంతర్జాతీయ వేదికలపై చైనా చర్యలను సీరియస్గా పంచుకోవాలి. ప్రత్యేకంగా బ్రిటన్, అమెరికా, జపాన్ వంటి దేశాలతో స్నేహ సంబంధాలను మరింత బలపరచాలి. ఐక్యరాజ్యసమితి, ఉగ్రవాద నిషేధ సంస్థల ద్వారా చైనా వ్యతిరేక చర్యలను పర్యవేక్షించడం అవసరం. చైనా సాంస్కృతిక దౌత్యానికి ప్రత్యామ్నాయం గా భారతదేశం స్థానిక భాషలు, సంప్రదాయాలను ప్రోత్సహించాలి. స్థానిక భాషలలో విద్య, మీడియా, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో భారతభక్తి పెరుగుతుంది.

ఈ విధంగా చైనా పేరు మార్పులు భారతదేశానికి మాత్రమే కాకుండా, దాని సార్వభౌమత్వానికి సవాలు వేస్తున్నాయి. భారతదేశం సమగ్రతతో, సున్నితత్వంతో మరియు ధైర్యంతో ముందడుగు వేసి ఈ సమస్యలను ఎదుర్కోవాల్సిన సమయం వచ్చేసింది.

## విదేశీ భామల కాళ్ళ ముందు...తెలంగాణ ఆత్మగౌరవం!



**■ విమర్శలకు తావిస్తున్న అందగత్తెల పర్యటనలు ■ "కాలనీయ యుగపు మానసికత"గా అభివర్ణించిన బిజేపి ■ తెలంగాణ మహిళలను కించపరిచేలా పర్యటన ఉందన్న బిఆర్ ఎస్ ■ పర్యాటకానికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు రావటాన్ని సహించలేకపోతున్నారంటున్న కాంగ్రెస్ ■ మన పోచంపల్లి కి వినూత్న ప్రచారం లభించిందన్న ప్రభుత్వం**

తేజస్వి
హైదరాబాద్

2025 మే 14నెలలో తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలో ఉన్న యునెస్కో వారసత్వ ప్రదేశమైన రామప్ప దేవాలయాన్ని మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించిన సందర్భంగా జరిగిన ఒక సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ సందర్భంగా, స్థానిక మహిళలు పోటీదారుల పాదాలను కడుగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ సంఘటనపై రాజకీయ పార్టీలు, సామాజిక కార్యకర్తలు, మరియు సామాజిక మాధ్యమ వినియోగదారులు తీవ్రంగా స్పందించారు.

మే 14న మిస్ వరల్డ్ పోటీదారులను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రముఖ ప్రదేశాలకు తీసుకెళ్లింది. ఇందులో భాగంగా కొందరు పోటీదారులు పోచంపల్లిని సందర్శించి, అక్కడి వస్త్ర నైపుణ్యాన్ని తిలకించారు. మరికొందరు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట, రామప్ప గుడిని సందర్శించారు. పోటీదారులను రెండు బ్యాచులుగా చేసి.. కొందర్ని వరంగల్ వేయి స్తంభాల గుడికి, మరికొందర్ని రామప్ప ఆలయానికి తీసుకెళ్లారు. వీరంతా సంప్రదాయ చీరకట్టులో వెళ్లారు.

రామప్ప, వేయి స్తంభాల ఆలయాలకు వెళ్లిన సమయంలో నీళ్లతో కాళు కడుక్కునేందుకు ఇత్తడి తాంబూల పళ్లెం, చెంబు వంటి ఏర్పాట్లు చేశారు. గైడ్ ఇస్తున్న సూచనలకు అనుగుణంగా మిస్ వరల్డ్ పోటీదారులు కాళ్లు కడుక్కుంటూ, ఫోన్లలో చిత్రీకరించుకున్నారు.

ఈ సమయంలో కొందరు పోటీదారులు చెంబులో నీళ్లతో ఏం చేయాలో తెలియక అటూ ఇటూ చూస్తూ కనిపించారు. ఇంకొందరు తోటి వారిని చూస్తూ కాళ్లు కడుక్కున్నారు.

అయితే, రామప్ప ఆలయం వద్ద స్థానిక మహిళా వలంటీర్లు కొందరు మిస్ వరల్డ్ పోటీదారుల పాదాలపై చెంబుతో నీళ్లు పోస్తూ కనిపించారు. తర్వాత కాళ్లు తుడుచుకునేందుకు అందరికీ నాప్కిన్స్ ఇవ్వగా.. ఒక వలంటీర్ మాత్రం ఓ పోటీదారు కాళ్లు తుడిచారు. దీనికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఈ సంఘటనపై తీవ్రంగా స్పందించాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ శాఖ అధ్యక్షుడు మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ చర్యను "కాలనీయ యుగపు మానసికత"గా అభివర్ణించారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ నేతలు కూడా ఈ చర్యను తెలంగాణ మహిళల గౌరవానికి అవమానంగా పేర్కొన్నారు.

మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లను ప్రభుత్వం కడిగించిందంటూ సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నాయకులు, పలువురు నెటిజన్లు పోస్టులు పెట్టారు. మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లను తెలంగాణ మహిళలతో కడిగించారంటూ వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

"ఇది చాలా అహస్యకరమైనది, క్షమించరానిది" అంటూ బీఆర్ఎస్ నాయకురాలు ఒకరు ట్వీట్ చేశారు. మిస్ వరల్డ్ పోటీదారులు వాళ్ల కాళ్లు వాళ్లే కడుక్కుంటే కూడా ఇంత రాద్ధాంతం చేయడమేంటని మరికొందరు నెటిజన్లు ప్రశ్నించారు. దీనిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి ఎక్స్లో స్పందించారు. రి

"తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం, తుడిపించడం దుర్మార్గమైన, అవమానకరమైన, అత్యంత హీనమైన చర్య. యావత్ మహిళా లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి" అని ట్వీట్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యను "అతిథి దేవో భవ" సూత్రానికి అనుగుణంగా నిర్వహించిన సంప్రదాయ ఆతిథ్యంగా పేర్కొంది. అయితే, ఈ వివరణ విమర్శకులను సంతృప్తి పరచలేదు.

"మేమూ వరంగల్ ఆడబిడ్డలమే. ఇక్కడ ఎవరి ఆత్మాభిమానం ఎవరికీ తాకట్టు పెట్టలేదు. వీడియోలో స్పష్టంగా చూడవచ్చు. మిస్ వరల్డ్ పోటీదారులు వారి కాళ్లు వారే కడుక్కున్నారు. ఆ తర్వాత కాళ్లు తుడుచుకునేందుకు నాప్కిన్స్ అందిస్తే, వారే తుడుచుకున్నారు" అని చెప్పారు వరంగల్ ఎంపి కావ్య.

తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలపై ముందు నుంచీ వివాదాలు చెలరేగాయి. మిస్ వరల్డ్ పోటీలకు వ్యతిరేకంగా మహిళా సంఘాలు, ప్రజా సంఘాల నేతలు నిరసన తెలిపారు. మే 10న పోటీల ప్రారంభం రోజున మహిళా సంఘాల నేతలు గచ్చిబౌలి స్టేడియం వద్ద నిరసన తెలిపారు. ఇందులో పాల్గొన్న పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సహాయ కార్యదర్శి కేవీన్ ఆశాలత తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. మే 14న వేయి స్తంభాల గుడికి వెళ్లే మార్గంలో కూడా కొందరు మహిళా సంఘాల నేతలు నిరసన తెలిపారు. వారినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

హైదరాబాద్లో ఈవెంట్ సందర్భంగా కొందరు మహిళా సంఘాల నేతలను హౌస్ అరెస్టు చేశారు. చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ సందర్భంగా రాంనగర్లోని మార్క్స్ భవనం, బాగ్ లింగంపల్లిలోని ఐద్వా కార్యాలయం, ఖైరతాబాద్లోని ఏఐఎంఎస్ కార్యాలయం వద్ద పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. ఒకవైపు దేశ సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం ఉంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం అందాల పోటీలకు ప్రాధాన్యం ఇస్తోందని పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య విమర్శించారు. శాంతియుతంగా మా నిరసన తెలియజేస్తుంటే హౌస్ అరెస్టులు చేస్తున్నారని ఆమె చెప్పారు.

"అందాల పోటీలు ఎందుకోసం నిర్వహిస్తున్నారు? వాటిని రద్దు చేయాలి" అని మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు .కాగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజా సంఘాలు, మహిళా సంఘాల అభ్యంతరాలను తోసిపుచ్చింది. "మిస్ వరల్డ్ పోటీలు ప్రపంచం ముందు తెలంగాణ ప్రతిష్ఠను పెంచుతాయి. తెలంగాణకు పెట్టుబడులు తీసుకువచ్చేందుకు పోటీలు ఉపయోగపడుతున్నాయి" అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల చుట్టూ అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని తెలంగాణ టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ అన్నారు.

తెలంగాణ టూరిజం, హెరిటేజ్, సాంస్కృతిక శాఖ పర్యవేక్షణలో అందాల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని ఫ్లై ఓవర్లు, కూడళ్లలో ప్రత్యేక లైటింగ్, మిస్ వరల్డ్ పోటీలను సూచించేలా లోగోలు ఏర్పాటు చేశారు. పోటీదారులను మే 12న బుద్ధ వనం సందర్శనకు తీసుకెళ్లింది తెలంగాణ ప్రభుత్వం. మే 13న చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించారు. పోటీదారులు ఎక్కడికి వెళ్లినా, రెడ్ కార్పెట్ వేసి నడిపించడం, ట్రాఫిక్ నిలిపివేయడం, ఫుట్ పాత్లపై ఉండే చిన్నచిన్న దుకాణాలు మూసివేయించడంపై విమర్శలు వస్తున్నాయి.

వేయి స్తంభాల గుడికి వెళ్లినప్పుడు వరంగల్ పట్టణంలోని ఆ గుడి ఉన్న రోడ్డులో దుకాణాలు మూసివేయించారు. రామప్ప టెంపుల్, చార్మినార్ వద్ద కూడా కొన్ని దుకాణాలు మూసివేయించారనే ఆరోపణలు వచ్చా యి. అయితే, సాధారణ దుకాణాలు తెరిచే ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇన్ని విమర్శల మధ్య ఈ ఘటన తలెత్తడం మాత్రం కొంత రేవంత్ రెడ్డి సర్కార్ కి తలనొప్పిగా మారిందనే అనుకోవాలి .

## ఏది సత్యం? ఏదసత్యం!?





**■ ఆపరేషన్ సింధూర్లో ప్రాణాలకు తెగించి పోరాడిన మన సైనికులు ■ యుద్ధ విరమణకు సై అంటునే సరిహద్దులలో పాక్ కాల్పులు ■ సామాజిక మాధ్యమాలలో నేటికీ కొనసాగుతున్న ఫేక్ ప్రచారాలు ■ వీటిని అనుసరించి వార్తా కథనాలు సృష్టిస్తున్న కొన్ని ప్రధాన మీడియాలు ■ ప్రజల్లో భయాందోళనలు, మానసిక ఒత్తిడి రెకెత్తించే ప్రయత్నాలు హేయం**

- ఫిరోజ్ ఖాన్,
9640466464

'జంగ్ ఔర్ మొహబ్బత్ మే సబ్ జాయజ్ హెూతా హై' అనేది ఒక హిందీ సామెత. అంటే దీనర్థం యుద్ధం, ప్రేమలో ప్రతీది సమంజసమే. దీన్ని నరనరాన ఒంటబట్టించుకున్న ఇండియా, పాకిస్తాన్ కు చెందిన మీడియా చానళ్లు.. యుద్ధ సమయంలో ఇష్టానుసారంగా వ్యవహరించాయి. సమాజం పట్ల తమకు సైతం ఒక నైతిక బాధ్యత ఉంటుందని మరిచి.. ఫేక్ న్యూస్ ను ప్రసారం చేశాయి. సోషల్ మీడియాలోనూ జోరుగా అసత్య ప్రచారం వైరల్ అయింది. దీంతో ప్రజల్లో భయాందోళనలు, మానసిక ఒత్తిడి రెకెత్తింది. అయితే ఇండియాలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్, ఆల్ట్ న్యూస్, పాకిస్తాన్ లో మీడియా మ్యాటర్స్ ఫర్ డెమోక్రసీ వంటి సంస్థలు ఫ్యాక్ట్ చెక్ చేసి అనేక అసత్య ప్రచారాలను ప్రజల ముందుకు తెచ్చాయి. ఆ తర్వాత కొన్ని చానళ్లు క్షమాపణలు కోరినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రెండు దేశాల మీడియా చానళ్లపై ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయత తగ్గిపోయింది. మరోవైపు ఆయా దేశాల ప్రజలకు మీడియా వ్యవహరిస్తున్న తీరు తెలిసొచ్చింది.

**అనేక క్లెయిమ్స్ ఫేక్..**

భారత్, పాకిస్తాన్ కు చెందిన న్యూస్ చానళ్లు, సోషల్ మీడియా అకౌంట్లు యుద్ధ సమయంలో చేసిన అనేక క్లెయిమ్స్ ఫేక్ అని ఆ తర్వాత నిర్ధారించబడ్డాయి. భారత రాఫెల్ యుద్ధ విమానం బహవల్పూర్ సమీపంలో కూల్చివేశారని, భారత సైనిక స్థావరంపై దాడి జరిగిందని పాకిస్తాన్ కు చెందిన కొన్ని చానళ్లు, సోషల్ మీడియా ఖాతాలు క్లెయిమ్ చేశాయి. అయితే ఆ వీడియోలు, చిత్రాలు 2021లో పంజాబ్లో జరిగిన మిగ్–21 క్రాష్, 2024లో మహారాష్ట్రలో సుఖోయ్–30 క్రాష్కు సంబంధించినవిగా తేలింది. పాకిస్తాన్లోని నన్కానా సాహిబ్ గురుద్వారాపై డ్రోన్ దాడి జరిగిందని జరిగిన ప్రచారాన్ని సైతం పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఖండించింది. 2020లో లెబనాన్లోని బీరుట్ పేలుడు ఫుటేజీని భారత్పై మిస్సైల్ దాడిగా పాకిస్తాన్ మీడియా చిత్రీకరించింది. మరోవైపు కరాచీ పోర్టుపై భారత నావికాదళం దాడి చేసిందని ఆజ్ తక్ చానల్ తప్పుడు వార్తను ప్రసారం చేసింది. ఆ తర్వాత అది ఫేక్ అని తేలింది. రెండు జేఎఫ్–17 జెట్ లు కోల్పోయామని పాకిస్తాన్ సైనిక అధికారి ఒప్పుకున్నట్లు ఒక ఏఐ జనరేటెడ్ డీప్ ఫేక్ వీడియోను ఒకరు పోస్టు చేయగా, దాన్ని ఏడు లక్షల సార్లు షేర్ చేశారు. అయితే ఆ తర్వాత అది నకిలీదని గుర్తించారు. అంతేకాకుండా ఇస్లామాబాద్ ను భారత సైన్యం స్వాధీనం చేసుకున్నదని, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ బం కర్ లో దాక్కున్నారని, భారత్ కు లొంగిపోయారని, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ రాజీనామా చేశారని, ఆయనను అరెస్ట్ చేశారని, పాకిస్తాన్ సైనికులను భారత్ ఖైదీలుగా చేసుకున్నదని ఇండియన్ మీడియా ఊదరగొట్టింది. అయితే ఇవన్నీ అసత్యాలేనని తర్వాత తేలింది.

**ఫ్యాక్ట్ చెకింగ్ తప్పనిసరి..**

తప్పుడు, అసత్య ప్రచారాలను ప్రజల ముందుకు తేవడానికి ఫ్యాక్ట్ చెకింగ్ తప్పనిసరిగా మారింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. భారత ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైందని, భారత పైలట్ శివానీ సింగ్ను పాకిస్తాన్ అదుపులోకి తీసుకున్నదని, ఇలాంటి 60కి పైగా జరిగిన అసత్య క్లెయిమ్ లను పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఖండించి వాస్తవాలను ప్రజల ముందుంచింది. పాకిస్తానీ జర్నలిస్టులు పాత ఘటనలను సంబంధించిన చిత్రాలను షేర్ చేస్తున్నట్లు ఆల్ట్ న్యూస్ సహ–స్థాపకుడు ప్రతీక్ సిన్హా గుర్తించి ప్రజల ముందుకు తెచ్చారు. పాకిస్తాన్లోని మీడియా మ్యాటర్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ అక్కడి స్థానిక మీడియా సంస్థలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని గుర్తించి రివర్స్ ఇమేజ్ సెర్చ్ ద్వారా ఫ్యాక్ట్ చెక్ చేసి వాస్తవాలను ప్రజల ముందుకు తెచ్చింది.


**అనేక దుష్పరిణామాలు**

ఇండియాకు చెందిన కొన్ని న్యూస్ చానల్స్ లైవ్ రిపోర్టింగ్ చేస్తున్నట్లు నటించాయి. ఫలానా చోటి నుంచి సైనికులు బయలుదేరారని, ఎయిర్ క్రాఫ్ట్ లు బయలుదేరాయని చెప్పాయి. దీని ద్వారా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. మరోవైపు భారత్లో 70% విద్యుత్ గ్రిడ్ సైబర్ దాడి వల్ల కుప్పకూలిందని, పాకిస్తాన్ మిస్సైల్ దాడులు చేసిందని వంటి కొన్ని తప్పుడు క్లెయిమ్ లు ప్రజల్లో భయాందోళనలను రేకెత్తించాయి. అసత్య సమాచారం వల్ల ప్రజల్లో ఆందోళన, భయం, ఒత్తిడి పెరిగింది. నన్కానా సాహిబ్ గురుద్వారాపై భారత్ డ్రోన్ దాడి చేసిందని పాకిస్తానీ ఖాతాలు చేసిన తప్పుడు క్లెయిమ్స్ తో భారత్లో సిక్కు సమాజంలో కల్లోలాన్ని రేకెత్తించే ఉద్దేశ్యంతో ఉందని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ గుర్తించింది. అయితే తప్పుడు క్లెయిమ్స్ ఆయా దేశాల మీడియా ఖ్యాతిని అంతర్జాతీయంగా దెబ్బతీశాయి. మీడియా సంస్థలు విశ్వాసాన్ని కోల్పోయాయి. ప్రస్తుత ఏఐ, డిజిటల్ యుగంలో న్యూస్ చానల్స్, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని మొదటిసారే విశ్వసించకుండా క్రాస్ చెక్ చేసుకోవడం మంచిది. ఇలాంటి ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ సైతం తమ అల్గారిథమ్ లో మార్పులు చేయాల్సిన అవసరముంది. న్యూస్ చానల్స్ కూడా బాధ్యతగా వ్యవహరించి వాస్తవాలను మాత్రమే ప్రసారం చేయాలి.

**ప్రపంచాన్ని భయపెట్టిన రేడియేషన్ లీక్**

పాకిస్తాన్లోని కిరానా హిల్స్ వద్ద ఉన్న అణు స్థావరాలపై భారత్ దాడి చేసిందని, దీని వల్ల న్యూక్లియర్ రేడియేషన్ లీక్ అవుతోందని ఒక పత్రం సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటిస్తున్నట్లు ఏఐ ద్వారా ఈ పత్రాన్ని క్రియేట్ చేశారు. స్థానిక ప్రజలు వాంతులు, తలనొప్పి, వికారం వంటి లక్షణాలతో బాధపడుతున్నారని, ఇది రేడియేషన్ లీక్కు సంకేతమని అందులో పేర్కొన్నారు. భారత సైనిక దాడులు సర్గోధా, నూర్ ఖాన్ ఎయిర్బేస్లను లక్ష్యంగా చేసుకున్నాయని, కిరానా హిల్స్ సమీపంలో జరిగిన దాడుల వల్ల రేడియేషన్ లీక్ జరిగిందని ఇందులో పేర్కొన్నారు. దీన్ని 'ఎక్స్'లో కొన్ని లక్షల సార్లు షేర్ చేశారు. దీంతో పాకిస్తాన్ తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన నెలకొన్నది. ఒక సందర్భంలో ఇది భారత్–పాకిస్తాన్ మధ్య అణు యుద్ధ భయాన్ని సైతం రేకెత్తించింది. అయితే ఇది నకిలీదని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ స్పష్టం చేసింది. పాకిస్తాన్లో ఎటువంటి న్యూక్లియర్ రేడియేషన్ లీక్ కాలేదని చెప్పింది. ఈ పత్రంలో అనేక తప్పులు ఉన్నాయని పేర్కొంది. భారత్ చర్యలు సంప్రదాయ ఆయుధాల పరిధిలోనే ఉన్నాయని, అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కూడా స్పష్టం చేశారు.

## నిశ్శబ్ద హంతకి పట్ల అవగాహన అవసరం



రక్తపోటు... ఇది ఒక మౌన వ్యాధి. లక్షణాల్లేకుండానే శరీరాన్ని లోపలివేపు నశింపజేసే "నిశ్శబ్ద హంతకి" అని దీనిని వైద్య నిపుణులు అభివర్ణిస్తారు. దీని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా... మన దేశంలోనూ అత్యంత తీవ్రమైన ఆరోగ్య సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజలలో రక్తపోటు పట్ల అవగాహన కల్పించడం, ముందస్తుగా గుర్తించి, నివారించడమే దీని ముఖ్య ఉద్దేశం. రక్తపోటు అనే పదం మన శరీరంలోని అత్యవసర ప్రక్రియకు చెందినది. మన హృదయం ప్రతి ముట్టెడు రక్తాన్ని శరీరంలోని ఇతర అవయవాలకు పంపిస్తుంది. ఈ పంపకంలో, రక్తం రక్తనాళాల్లోకి ప్రెషర్తో ప్రవహిస్తుంది. దీని ద్వారానే శరీరం జీవశక్తిని పొందుతుంది. ఈ ప్రెషర్, లేదా ఒత్తిడినే రక్తపోటు అంటారు. ఇది రెండు రకాలుగా కొలుస్తారు. గుండె శ్వాసించే సమయంలో వచ్చేది సిస్టాలిక్ ప్రెషర్, విశ్రాంతి సమయంలో డయాస్టాలిక్ ప్రెషర్. సాధారణంగా 120/80 %ఎఎ ఎస్త్ర% వరకు ఉండే రక్తపోటు ఆరోగ్యంగా పరిగణించ బడుతుంది.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (%×జవీ=%) నిర్వహించిన అధ్యయనాల ప్రకారం, దేశంలో సుమారు 31 కోట్ల మంది ప్రజలు %-% అంటే దాదాపు నాలుగింట ఒక వంతు జనాభా %-% రక్తపోటుతో బాధ పడుతున్నారు. పురుషులలో ఇది సగటున 24 శాతంగా ఉండగా, మహిళలలో 21 శాతంగా నమోదు అయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (%చీఖీనూ%-5) ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లోకంటే పట్టణాల్లో రక్తపోటు వ్యాప్తి మరింత అధికంగా ఉంది. ఇది జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, మరియు శారీరక చురుకుదనాన్ని కోల్పోవడం వంటి అంశాలకు నిదర్శనం. మహారాష్ట్ర రాష్ట్రంలో పరిస్థితి మరింత శోచనీయంగా ఉంది. ఇండియా హైపర్టెన్షన్ కంట్రోల్ ఇనిషియేటివ్ ప్రకారం, రాష్ట్రంలో సుమారు 27 లక్షల మంది నమోదైన రక్తపోటు రోగులున్నారు. ముంబై వంటి మహా నగరాల్లో ఈ వ్యాధి వ్యాప్తి 35 శాతం దాటినట్లు గణాంకాలు చెబుతున్నాయి. కేవలం వృద్ధుల్లోనే కాక, యువతలోను, కొద్దిపాటి మానసిక ఒత్తిడికే విలవిలలాడే ఉద్యోగ జీవనశైలిలో ఉన్నవారి లోనూ హైపర్టెన్షన్ పెరుగుతోంది.

రక్తపోటుకు ముఖ్య కారణాలు అనేకం %-% అధిక బరువు, అధిక ఉప్పు వాడకం, ధూమపానం, మద్యం, ఆందోళన, కుటుంబ వారసత్వం, వ్యాయామాభావం మొదలైనవి. చాలా సందర్భాల్లో ఇది లక్షణాల్లేకుండా వస్తుంది. కానీ దీర్ఘకాలంగా అది గుండెపోటు, స్ట్రోక్, కిడ్నీ సమస్యలు, కనురెప్పల నష్టం వంటి తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందుకే దీన్ని "నిశ్శబ్ద హంతకి" అంటారు.

ఈ పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరం. ప్రతి ఒక్కరూ తమ రక్తపోటును క్రమం తప్పకుండా కొలవడం మొదలు పెట్టాలి. ఆహార నియమాలు పాటించాలి – తక్కువ ఉప్పు, ఎక్కువ పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ చేయడం, మద్యం, ధూమపానం మానేయడం, యోగా, ధ్యానం వంటి పద్ధతులతో ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ఎంతో ఉపకరిస్తుంది. మునుపు నుంచి రక్తపోటుతో బాధపడేవారు వైద్యుల సలహా మేరకు మందులు నిర్లక్ష్యం చేయకుండా వాడాలి. 2025లో ప్రపంచ రక్తపోటు దినోత్సవం థీమ్ ు "%వీఝుంబతీవ్ శీబతీ దీశ్రీశీశీస ూతీవంంబతీవ ూాఎఎబతీష్వశ్రీఎ, జశీఞ్ తీశీశ్రీ ×, ూఱజవ ూశీఅస్త్రవతీ%" ు అంటే "మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, అదుపులో పెట్టుకోండి, ఆయుష్షు పెంచుకోండి". ఈ సందేశం మన ఆరోగ్యంపై మేల్కొలుపుగా నిలవాలి. మన ఆరోగ్యాన్ని మనమే పట్టించుకోవాలన్న సంకల్పానికి ఇది ఒక గొప్ప అవకాశం. ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా మాత్రమే మనం ఈ మౌన వ్యాధిని ఎదుర్కొన గలుగుతాం


రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494.

# బిజినెస్

## కెపి ఐ ఎల్ కు 2,372 కోట్ల కొత్త ఆర్డర్లు

ముంబై : విద్యుత్ మరియు మౌలిక సదుపాయాల రంగంలో ప్రముఖ ఇంజనీరింగ్ మరియు నిర్మాణ సంస్థలలో ఒకటైన కల్పతరు ప్రాజెక్ట్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ దాని అంతర్జాతీయ అనుబంధ సంస్థలతో కలిసి సుమారు 2,372 కోట్ల విలువైన కొత్త ఆర్డర్లు / అవార్డుల నోటిఫికేషన్లు పొందింది. భారతదేశం మరియు విదేశీ మార్కెట్లో విద్యుత్ ప్రసారం పంపిణీ వ్యాపారంలో ఆర్డర్లు, భారతదేశంలో భవనాలు మరియు కర్మాగారాలు వ్యాపారంలో ఆర్డర్లు అందుకుంది.

కల్పతరు ప్రాజెక్ట్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎండి -సిఈఓ మనీష్ మోహెన్నాత్ మాట్లాడుతూ, "మా టి అండ్ డి మరియు బి అండ్ ఎఫ్ వ్యా పారంలో గణనీయమైన ఆర్డర్ విజయాలతో, మేము 2026 ఇర్థిరక ఏడాదిలో ను సానుకూల ఊపును కొనసాగిస్తూ ప్రారంభించాము. %ఒణ% వ్యాపారంలో ఆర్డర్లు విజయాలు భారతదేశం, నార్డిక్స్ మరియు మధ్యప్రాచ్యంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈపిసి మార్కెట్లలో మా మార్కెట్ స్థానాన్ని మెరుగుపరచడంలో మాకు సహాయపడతాయి. ఇంకా, బి అండ్ ఎఫ్వ్యా వ్యాపారంలో ఆర్డర్లు పెద్ద ప్రఖ్యాత డెవలపర్ల నుండి పునరావృతమయ్యే ఆర్డర్లు, సకాలంలో డెలివరీ మరియు నాణ్యత కోసం దాని బలమైన ట్రాక్ రికార్డ్ కారణంగా కెపిఐఎల్ కి ఇవ్వబడ్డాయి. బలమైన వ్యాపార దృశ్యమానత మరియు స్థిరపడిన అమలు సామర్థ్యాల ఆధారంగా విద్యుత్ ప్రసారం మరియు పౌర వ్యాపారం యొక్క వృద్ధి అవకాశాలపై మేము చాలా ఆశాజనకంగా ఉన్నాము." అని అన్నారు.




### అలెంబిక్ ఫార్మా రివరోక్సాబాన్ టాబ్లెట్లకు
## యుఎస్ఎఫ్డిఏ తుది ఆమోదం

ముంబై: అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (అలెంబిక్) ఈరోజు దాని సంక్షిప్తీకరించిన కొత్త డ్రగ్ అప్లికేషన్ రివరోక్సాబాన్ టాబ్లెట్లుయుఎస్ పి , 2.5 ఎం.జి, 10ఎం.జి, 15 ఎం.జి, మరియు 20 ఎం.జి లకు యుఎస్ ఫుడ్ & డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నుండి తుది ఆమోదం పొందిందని ప్రకటించింది. రివరోక్సాబాన్ మాత్రలు, 2.5ఎం.జి, సూచించబడ్డాయి: కరోనరీ ఆర్టరీ వ్యాధిఉన్న రోగులలో ప్రధాన హృదయ సంబంధ సంఘటనల ప్రమాదా న్ని తగ్గించడానికి, ఇటీవలి రోగలక్షణ కారణంగా దిగువ అంత్య భాగాల రివాస్కులరైజేషన్ తర్వాత రోగులతో సహా పరిధీయ ధమని వ్యాధి ఉన్న రోగులలో ప్రధాన థ్రోంబోటిక్ వాస్కులర్ సంఘటనల ప్రమాదాన్ని తగ్గించ డానికి. వివరణాత్మక సూచన

## హెచ్చుతగ్గులకు లోహ ధరలపై మోతీలాల్ ఓస్వాల్ అంచనా

ముంబై, : మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నివేదిక ప్రకారం, చాలా లోహాలకు సరఫరా మిగులు అంచనాలు, బలహీనపడే ష్ట గణాంకాలు మరియు యుఎస్ -చైనా మధ్య చర్చలపై స్థిరమైన నవీకరణల మధ్య బేస్ మెటల్స్ చిక్కుకున్నాయి, ఇది మార్కెట్ పాల్గొనేవారిని అంచున ఉంచుతుంది మరియు భవిష్యత్తు మార్గం గురించి అనిశ్చితంగా ఉంటుంది అమెరికా తన వాణిజ్య భాగస్వాములపై నిరంతరం సుంకాలను విధిస్తూనే, చైనా దిగుమతులపై రేట్లను ఎక్కువగా ఉంచుతోంది – కొన్ని వస్తువులపై సుంకాలు 245% వరకు ఉన్నాయి. అయితే, చైనా తన దేశ ప్రయోజనాలను కాపాడుకోవడంలో ముందంజలో ఉంది మరియు అమెరికా నిరంతరం 'ఏకీకృతం' కావడానికి వ్యతిరేకంగా పోరాడుతోంది. UKతో పురోగతి సాధించిన తర్వాత, ట్రంప్ పరిపాలన రెండు దేశాలు అనుభవించడం ప్రారంభించిన ఆర్థిక ఇబ్బందులను తగ్గించడానికి చైనాతో గణనీయమైన తగ్గింపు చర్యలను కూడా తీసుకుంది

రాగి ధరలో హెచ్చుతగ్గులు పెరుగుతున్నాయి – మార్చిలో $10,000 కంటే ఎక్కువ స్థాయిలను క్లుప్తంగా తాకింది, ఆ తర్వాత వారంలోనే దాదాపు $8,000కి పడిపోయింది మరియు తిరిగి $9,500కి చేరుకుంది. రాగి దిగుమతులు జాతీయ భద్రతకు ముప్పు కలిగిస్తాయా లేదా అనేది దర్యాప్తు చేయాలని వాణిజ్య శాఖను ఆదేశిస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన వార్తల తర్వాత, ఈ దిగుమతులపై 25% సుంకం విధించే అవకాశం ఉందా, ధరల మధ్య ధర వ్యత్యాసం ఏర్పడింది. ఇది ఆర్బిట్రేజ్ అవకాశాలను సృష్టించింది, సంభావ్య సుంకాలను నివారించడానికి ఊహాజనిత షిప్మెంట్లు మరియు ప్రణాళికాబద్ధమైన డెలివరీలను ఫ్రంట్లోడింగ్ చేయడానికి దారితీసింది.

### భూటాన్ బోధనా సంఘం కోసం
## శామ్ సంగ్ గ్యాలక్సీ ఎంపవర్డ్ ప్రోగ్రాం



గురుగ్రామ్ : శామ్ సంగ్, భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, భూటాన్లోని మారుమూల ప్రాంతాల నుండి ప్రగతిశీల విద్యావేత్తలను దాని వృద్ధి చెందుతున్న కమ్యూనిటీలోకి స్వాగతిస్తోంది. కమ్యూనిటీ నేతృత్వంలో 'గ్యాలక్సీ ఎంపవర్డ్' పేరుతో రూపుదిద్దుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమం, విద్యా రంగంలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్లు మరియు నిర్వాహకులకు సాధికారత కల్పించడం ద్వారా విద్యలో గణనీయమైన మార్పును తీసుకురావడంపై దృష్టి సారిస్తుంది.డిసెంబర్ 2024లో భారతదేశంలో ప్రారంభించబడిన 'గ్యాలక్సీ ఎంపవర్డ్' కార్యక్రమం, తరచుగా ఆన్-గ్రౌండ్ మరియు ఆన్లైన్ లెర్నింగ్ ఈవెంట్ల ద్వారా భవిష్యత్తు దిశగా ఉపాధ్యాయులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పుడు, లీనమయ్యే వర్క్షాప్లు మరియు సహకార అభ్యాసం ద్వారా, భూటాన్ ఉపాధ్యాయులు కూడా సాంకేతికత మరియు ఆవిష్కరణలతో తరగతి గదులను పునర్నిర్వచించే ఈ ఉద్యమంలో భాగమయ్యారు. శామ్సంగ్ తమ విద్యా రంగంలోని తాజా ఆవిష్కరణలను పరిచయం చేసింది, అందులో ఆధునిక, సమగ్ర బోధన కోసం రూపొందించిన గ్యాలక్సీ పరికరాలు మరియు గ్యాలక్సీ %ూ×% అప్లికేషన్లు ఉన్నాయి. ఈ కార్యక్రమం భూటాన్లోని విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్యా శాఖ, ఉపాధ్యాయ మరియు విద్యా నాయకత్వ విభాగం భాగస్వామ్యంతో సులభతరం చేయబడింది.

"ఇంతకు ముందు నేను ఇంటరాక్టివ్ వైట్బోర్డ్ను ఉపయోగించలేదు. దానిని చూసినప్పుడు, నా విద్యార్థులకు పాఠాలను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు అనేక ఆలోచనలు వచ్చాయి" అని వాంగ్ద్యూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఖండు అన్నారు.

శామ్సంగ్ ప్రాంతీయ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఇమ్మర్షన్ కార్యక్రమంలో ఖండోథాంగ్ ప్రాథమిక పాఠశాల (సామ్ట్సే), పెల్రిథాంగ్ హయ్యర్ సెకండరీ స్కూల్ (గెలెఫు, సర్పాంగ్), లోబెసా లోయర్ సెకండరీ స్కూల్ (పునాఖా జోంగాగ్), యోచెన్ సెంట్రల్ స్కూల్ (పెమా గట్షెల్), ఫుయంట్షోలింగ్ ప్రాథమిక పాఠశాల (ఫుయంట్షోలింగ్ థ్రోమ్డే) మరియు చుఖా జోంగా గ్ వంటి వివిధ పాఠశాలల నుండి విద్యావేత్తలు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ జనరాలి 'హెల్త్ అన్లిమిటెడ్' ఆరోగ్య బీమా

హైదరాబాద్ 5: పట్టణ భారతదేశంలో మనలో చాలా మందికి, ఆర్థిక రక్షణ విషయానికి వస్తే ఆరోగ్య బీమా అనేది ఉత్తమ పరిష్కారం, కానీ పెరుగుతున్న ఆసుపత్రిలో చేరడం మరియు వైద్య ఖర్చులు ఆరోగ్య బీమా కవర్ యొక్క సమర్థతపై ప్రశ్నలను లేవ-నెత్తుతున్నాయి. ఈ పెరుగుతున్న ఆందోళన సమగ్ర ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల అవసరాన్ని హైలైట్ చేస్తుంది.

పెరుగుతున్న వైద్య ఖర్చుల మధ్య ప్రతి పది మంది బీమాదారులలో ఎనిమిది మందికి పైగా తమ ఆరోగ్య కవరేజ్ యొక్క ప్రభావం గురించి అనిశ్చితంగా ఉన్నారని ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ - చహెల్త్ అన్లిమిటెడ్ ప్రత్యేక సర్వే తెలిపింది. ఇటీవల 25ం సంవత్సరాల వయస్సు గల 800 మంది బీమా చేయబడిన వ్యక్తులపై నిర్వహించిన ఈ సర్వే, ప్రస్తుత ఆరోగ్య బీమా కవరేజ్ యొక్క సమర్థత గురించి పెరుగుతున్న ఆందోళనలను వెల్లడించింది.021లో ఇతర ఆసియా దేశాలలో భారతదేశం అత్యధిక వైద్య ద్రవ్యోల్బణ రేటును కలిగి ఉంది - దాదాపు 14 శాతం - చైనా (12 శాతం), ఇండోనేషి యా (10 శాతం), వియత్నాం (10 శాతం) మరియు ఫిలిప్పీన్స్ (9శాతం)లను అధిగమించింది.

హెల్త్ అన్లిమిటెడ్ ప్రారంభం గురించి ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ అయిన అనుప్ రా"ఆరో గ్య రక్షణ ఉన్నప్పటికీ, భారతదేశంలోని చాలా మందికి వైద్య చికిత్స ఖర్చు పెరగడం ఆందోళన కలిగిస్తుంది. మా కస్టమర్లకు జీవితకాల భాగస్వాములుగా, ఈ సవాళ్లను పరిష్కరించడానికి మేము ప్రయత్ని స్తాము మరియు భారతీయ వినియో గదారు నికి తగిన పరిష్కారాలను అందిస్తాము. మా సమగ్ర ఆరోగ్య బీమా సమర్పణ, 'హెల్త్ అన్లిమిటెడ్', మా కస్టమర్లు అధిక బిల్లుల సమయంలో కూడా, వారి బీమా మొత్తం అయిపోయినప్పటికీ, కవర్ అయి-ుపోకుండా చూస్తుంది."

## అపోలో - ఎస్బిఐ కార్డ్ సెలక్ట్ కార్డ్ క్రెడిట్ కార్డ్ ఆరంభం




న్యూఢిల్లీ : భారతదేశంలో అతిపెద్ద ప్యూర్-ప్లే క్రెడిట్ కార్డ్ జారీదారు అయిన SBI కార్డ్ మరియు దేశంలోని అతిపెద్ద రిటైల్ ఫార్మసీ నెట్వర్క్ను నిర్వహించే అపోలో హెల్త్కో, అలాగే ప్రముఖ ఓమ్ని-ఛానల్ డిజిటల్ హెల్త్ ప్లాట్ఫామ్ అపోలో 24ఎ7 తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించాయి. ఈ భాగస్వామ్య ఫలితంగా, ఆరోగ్య మరియు సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించిన సహ-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ – అపోలో ఎస్ బిఐ కార్డ్ సెలెక్ట్ కార్డ్ ను ప్రారంభించాయి. నేటి ఆరోగ్య స్పృహ కలిగిన వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చ డానికి ఈ ప్రీమియం క్రెడిట్ కార్డ్ను ఆవిష్కరించారు. ఇది ఆరోగ్య సంరక్షణ పొదుపులు మరియు ఆర్థిక బహుమతుల యొక్క ఆకర్షణీయమైన మిశ్రమాన్ని అందిస్తుంది. కస్టమర్లు ఈ క్రెడిట్ కార్డ్ కోసం ఎస్బీఐ కార్డ్ అధికారిక వెబ్సైట్ SBICard.com ను సందర్శించడం ద్వారా లేదా అపోలో 24ఎ7 యాప్లో డిజిటల్గా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. అదనంగా, ఎస్ బిఐకార్డ్ స్పంట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉంది. ఎంపిక చేసిన అపోలో ఫార్మసీ స్టోర్లలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

శ్రీమతి. సలిలా పాండే, ఎస్ బిఐ కార్డ్ ఎండి అండ్ సిఈఓ మాట్లాడుతూ ఎస్ బిఐ కార్డ్ లో, ఆరోగ్యంతో పాటు శ్రేయస్సుపై దృష్టి సారించే నేటి సజాగ్రత కలిగిన వినియోగదారుల ఆధునిక ఖర్చు అవసరాలు మరియు ఆశయాలను మేము అర్థం చేసుకున్నాము. ఈ అవసరాన్ని పరిగణలోకి తీసుకొని, అపోలో హెల్త్కోతో కలిసి అపోలో ఎస్ బిఐ కార్డ్ సెలెక్ట్ కార్డ్ను పరిచయం చేయడం మా వ్యూహాత్మక భాగస్వామ్యంగా నిలిచింది. ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను ఆలోచనాత్మకంగా అందించడం ద్వారా, అలాగే విలువైన రివార్డులను కలిపి, మా వినియోగదారులు ఆరోగ్య మరియు శ్రేయస్సు లక్ష్యాలకు కట్టుబడి ఉండేటటువంటి శక్తిని అందించడమే మా లక్ష్యం. అదనంగా, వివిధ ఆర్థిక ప్రయోజనాలను ఆస్వాదించే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నాము." అని అన్నారు.

## నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్తో ఒడిశా సర్కార్ ఒప్పందం



భారతదేశంలోని ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు ఒడిశా ప్రభుత్వం పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాల ద్వారా ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి మరియు ఒడిశా అంతటా యువత కోసం విద్యార్థి నైపుణ్య కార్యక్రమాలను అమలు చేయడానికి ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. బిఎఫ్ ఎస్ఐ ఈ అవగాహన ఒప్పందం నేడు భువనేశ్వర్లో ఒడిశా ప్రభుత్వ ఉన్నత విద్య, క్రీడలు - యువజన సేవలు, ఒడిశా భాష, సాహిత్యం & సంస్కృతి రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత), సూర్యబన్షి సూరజ్ సమక్షంలో NSE చీఫ్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ కృష్ణన్ మరియు ఒడిశా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ కిషోర్ మోహపాత్రల మధ్య మార్పిడి జరిగింది. అవగాహనలో భాగంగా, ఒడిశా ప్రభుత్వ మద్దతుతో NSE ఆర్థిక అక్షరాస్యత మరియు పెట్టుబడిదారుల అవగాహనను వ్యాప్తి చేయడానికి సెమినార్లు, శిబిరాలు, జ్ఞాన సమావేశాలు, రోడ్ షోలు, వర్క్షాప్ల ద్వారా అవగాహన డ్రైవ్లు నిర్వహిస్తుంది. ఈ అవగాహన ఒప్పందం యువతకు పరిశ్రమ సంబంధి,త నైపుణ్యాలతో సాధికారత కల్పిం చడం మరియు బిఎఫ్ఎస్ఐ రంగంలో వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంచడం కూడా లక్ష్యంగా పెట్టుకుంది.ఒడిశా విస్తరిస్తున్న ఆర్థిక పర్యావరణ వ్యవస్థ ను కలిగి ఉంది మరియు విద్యార్థులు, పెట్టుబడిదారులు మరియు కార్పొరేట్లను సాధికారత కల్పించడం చాలా అవసరం. ఈ అవగాహన వివిధ వాటాదారులను లక్ష్యంగా చేసుకుని ఆర్థిక పర్యావరణ వ్యవస్థ యొక్క వివిధ అంశాలను స్వీకరిస్తుం. సూర్యబన్షి సూరజ్, , ఉన్నత విద్య, క్రీడలు యువజన సేవలు, ఒడియా భాష, సాహి త్యం సంస్కృతి, ప్రభుత్వం. "మా ప్రాంతం లో ఆర్థిక అక్షరాస్యత, పెట్టుబడి దారుల అవగాహన మరియు విద్యార్థుల నైపుణ్యా లను ప్రోత్సహించడానికి NSEతో భాగస్వా మ్యం కుదుర్చుకోవడం ఒడిశా ప్రభుత్వం గర్వంగా ఉంది" అని ఒడిశా ప్రభు త్వం తెలిపింది. ఈ అవగాహన ఒప్పందం కేవలం ఆర్థిక జ్ఞానాన్ని విస్తరించడం గురించి మాత్రమే కాదుబీ ఇది మా విద్యార్థులకు ఆర్థిక రంగానికి సంబంధించి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలతో సాధికారత కల్పించడం గురించి. కలిసి, మేము ఒడిశాలో స్థిరమైన వృద్ధికి మార్గం సుగమం చేసే బలమైన ఆర్థిక పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తున్నాము". అనపి అన్నారు.

## ప్రపంచంలోని టాప్ 50 బ్రాండ్లలో ఒకటిగా టిసిఎస్




న్యూయార్క్ -ముంబై : ఐటీ సేవలు, కన్సల్టింగ్ మరియు వ్యాపార పరిష్కారాలలో ప్రపంచ అగ్రగామి అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , కాంటర్ బ్రాండ్జెడ్ మోస్ట్ వాల్యూయ బుల్ గ్లోబల్ బ్రాండ్స్ 2025 నివేదికలో ప్రపంచవ్యాప్తంగా 100 అత్యంత విలువైన బ్రాండ్లలో ఒకటిగా నిలిచింది. న్యూయార్క్లో కాంటార్ నిర్వహించిన ప్రత్యేక 20వ ఎడిషన్ వేడుకలో, టిసిఎస్ బ్రాండ్ విలువ 57.3 బిలియన్లకు చేరుకుంది, ఇది సంవత్సరానికి 28% వేగవంతమైన వృద్ధితో ఉంది

పరిశ్రమ రంగాలలో ప్రపంచంలోని ప్రముఖ బ్రాండ్లను కలిగి ఉన్న జాబితాలో టిసిఎస్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చ45వ స్థానంలో ఉంది. ఈ సంవత్సరం వృద్ధి బ్రాండ్ ఈక్విటీ, అనుకూలత మరియు అవగాహనలో పదునైన త్వరణాన్ని సూచిస్తుంది. మొమెంటం-నిర్వహించిన ప్రత్యేక స్వతంత్ర బ్రాండ్ ఆడిట్లో, ప్రపంచవ్యాప్తంగా 26 దేశాలలో వ్యాపార కార్యనిర్వాహకులతో 95% సహాయక బ్రాండ్ అవగాహనను ప్రదర్శించింది,

"గత పావు శతాబ్దంలో బ్రాండ్జెడ్ డేటాబేస్ లోతును ఉపయోగించి, సరైన స్థాయి పెట్టుబడి మరియు వ్యూహాత్మక దృష్టితో, బ్రాండ్లు వాటి యజమానుల వృద్ధిని పెంచే భారీ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని మా అంతర్దృష్టులు చూపిస్తున్నాయి. ఈ సంవత్సరం టిసిఎస్ పనితీరు దాని పోర్ట్ఫోలియోల ద్వారా నడు స్తున్న ఏఐ సామర్థ్యాలతో స్థాయిలో ఆవిష్కరణలు చేయగల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. టిసిఎస్ వ్యూహాత్మక స్పాన్సర్షిప్ కార్యక్రమాలు దాని బ్రాండ్ చుట్టూ బలమైన ప్రపంచ ఉనికిని మరియు సంఘాన్ని నిర్మిస్తూనే ఉన్నాయి" అని కాంటర్ బ్రాండ్జెడ్ అధిపతి మార్టిన్ గెరిరియా అన్నారు.

## యమహా ద్విచక్ర వాహనాలకు 10 సంవత్సరాల వారంటీ



భారతదేశంలో తన 40 సంవత్సరాల మైలురాయిలో భాగంగా, యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ , భారతదేశంలో తయారు చేసిన మోటార్ సైకిళ్ళు మరియు స్కూటర్ల శ్రేణి అంతటా 10 సంవత్సరాల మొత్తం వారంటీ కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ చొరవ యమహా యొక్క కొనసాగుతున్న ప్రీమియం బ్రాండ్ వ్యూహంలో కీలకమైన స్తంభాన్ని సూచిస్తుంది, ఇది దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు ఉన్నతమైన నాణ్యత, దీర్ఘకాలిక విశ్వసనీయత మరియు పూర్తి మనశ్శాంతిని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.కొత్త 10 సంవత్సరాల మొత్తం వారంటీలో 2 సంవత్సరాల ప్రామాణిక వారంటీ మరియు ఇంధన ఇంజెక్షన్ వ్యవస్థతో సహా ఇంజిన్ మరియు ఎలక్ట్రికల్ భాగాలను కవర్ చేసే అదనపు 8 సంవత్సరాల పొడిగించిన వారంటీ ఉన్నాయి. దీనితో, యమహా ద్విచక్ర వాహనాలు ఇప్పుడు దాని హైబ్రిడ్ స్కూటర్ శ్రేణి మేక్సీ స్పోర్ట్ స్కూటర్ ఏరనోక్స్ 155 వెర్షన్ % లకు 1,00,000 కి.మీ వరకు పరిశ్రమ-ప్రముఖ వారంటీ కవరేజీని పొందుతాయి. ఈ టోటల్ వారంటీ చొరవ కింద మొత్తం దేశంలో తయారు చేయదబడిన మోటార్సైకిల్ శ్రేణి ( ఎఫ్ జెడ్ సిరీస్, ఆర్15, మరియు ఎంటి – 15) 1,25,000 కి.మీ వరకు కవర్ చేయబడుతుంది.భారతదేశంలో తన విజయాన్ని జరుపుకోవడానికి, పరిమిత కాలానికి అన్ని కొత్త కస్టమర్లకు అదనపు ఖర్చు లేకుండా 'టోటల్ వారంటీ' కార్యక్రమాన్ని కంపెనీ అందిస్తోంది. ఈ చొరవ ఉత్పత్తి నాణ్యతపై బ్రాండ్ యొక్క విశ్వాసాన్ని మరియు దీర్ఘకాలిక యాజమాన్య విలువకు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రారంభ వ్యవధి తర్వాత, పొడిగించిన వారంటీ నామమాత్రపు ఛార్జీకి అందుబాటులో ఉంటుంది, ఇది కస్టమర్లకు నిరంతర మనశ్శాంతిని నిర్ధారిస్తుంది.

## టి సి ఐ 2025 సంవత్సర ఆర్థిక ఫలితాల వెల్లడి




గురుగ్రామ్ : ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (టి సి ఐ), ఇండియా అనేది ఇంటిగ్రేట్ చేయబడిన మల్టీ మోడల్ లాజిస్టిక్స్ మరియు సరఫరా పరిష్కారాలను అందించే సంస్థ. అది ఈరోజు ఈ త్రైమాసికానికి మరియు మార్చ్ 31, 2025 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను వెల్లడించింది.

**Q4 FY%2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక హైలెట్స్**

- ఆదాయం: ఇదే కాల వ్యవధి లో గత సంవత్సరం ₹ 10,954 మిలియన్ల తో పోలిస్తే ఆదాయం యొక్క పూర్తి నివేదిక 9.3% ఎదుగుదల తో 11,972 మిలియన్ లకు చేరుకుంది.
- ఈ బి ఐ డి టి ఏ: సంస్థ యొక్క వడ్డీ కి ముందు ఆదాయం, టాక్సులు, తగ్గుదల మరియు యమార్టైజేషన్ (ఈ బి ఐ డి టి ఏ) ₹ 1,401 మిలియన్ రూపాయల వద్ద నిలిచింది మరియు అది 2024 ఆర్థిక సంవత్సరం లో 11.3% పెరుగుదల తో ₹ 1,259 మిలియన్ల కు చేరుకుంది.
- టాక్స్ తరువాత లాభం (పి ఏ టి): ముందు సంవత్సరం ₹ 1,033 మిలియన్స్ తో పోలిస్తే పి ఏ టి 11.4% నుంచి ₹ 1,151 మిలియన్ రూపాయలకు పెరిగింది.

## యుకె సంపన్నుల జాబితాలో హిందూజా కుటుంబం అగ్రస్థానం



హైదరాబాద్ 110 ఏళ్ల బహుళజాతి సంస్థ అయిన హిందూజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ హిందూజా నేతృత్వంలోని హిందూజా కుటుంబం, వరుసగా నాలుగో సంవత్సరం35.3 బిలియన్లతో సండే టైమ్స్ సంపన్నుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. సండే టైమ్స్ సంపన్నుల జాబితా అనేది యునైటెడ్ కింగ్డమ్లో నివసిస్తున్న అత్యంత సంపన్న వ్యక్తులు మరియు కుటుంబాల యొక్క ఖచ్చితమైన వార్షిక ర్యాంకింగ్, 2025 ఎడిషన్లో 350 ఎంట్రీలతో. ప్రపంచవ్యాప్త ఎదురుగాలులు మరియు విధాన మార్పులు ఉన్నప్పటికీ, హిందూజా కుటుంబం అసాధారణమైన వ్యాపార స్థితిస్థాపకత మరియు ప్రపంచ నాయకత్వాన్ని ప్రదర్శిస్తూనే ఉంది.చైర్మన్ జి.పి. హిందూజా నేతృత్వంలోని యుకె - ఆధారిత కుటుంబ కంపెనీల సమూహం, మొబిలిటీ, డిజిటల్ టెక్నాలజీ, బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్, మీడియా, ప్రాజెక్ట్ డెవలప్మెంట్, లూబ్రికెంట్స్ మరియు స్పెషాలిటీ కెమికల్స్, ఎనర్జీ, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ మరియు హెల్త్కేర్ వంటి అనేక రంగాలలో పెట్టుబడులతో 38 దేశాలలో పనిచేస్తుంది.

ముఖ్యంగా, గత సంవత్సరంలో, హిందూజా గ్రూప్ భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంపై దృష్టి సారించింది, ఇందులో వాహన ఛార్జింగ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు ఉన్నాయి, ఇది స్థిరత్వం మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఆవిష్కరణల వైపు వ్యూహాత్మక కీలకాంశాన్ని ప్రతిబింబిస్తుంది. వారి వ్యాపార సామ్రాజ్యానికి మించి, హిందూజా కుటుంబం హిందూజా ఫౌండేషన్ ద్వారా సామాజిక ప్రభావానికి లోతుగా కట్టుబడి ఉంది, ఇది విద్య, ఆరోగ్య సంరక్షణ, స్థిరమైన గ్రామీణాభివృద్ధి మరియు నీటి సంరక్షణలో పరివర్తనాత్మక చొరవలపై దృష్టి పెడుతుంది, ఇది భౌగోళిక ప్రాంతాలలోని కమ్యూనిటీలను ప్రభావితం చేస్తుంది. ది సండే టైమ్స్ రిచ్ లిస్ట్ 2025లో కనిపించిన ఇతర గౌరవనీయమైన పేర్లలో డేవిడ్ మరియు సైమన్ రూబెన్ మరియు కుటుంబం 26.873 బిలియన్లతో, సర్ లియోనార్డ్ బ్లావట్నిక్25.725 బిలియన్లతో, సర్ జేమ్స్ డైసన్ మరియు కుటుంబం20.8 బిలియన్లతో, ఇడాన్ ఒఫర్20.121 బిలియన్లతో, గై, జార్జ్, అలాన్నా మరియు గాలెన్ వెస్టన్ మరియు కుటుంబం17.746 బిలియన్లతో, సర్ జిమ్ రాట్క్లిఫ్17.046 బిలియన్లతో, లక్ష్మీ మిట్టల్ మరియు కుటుంబం15.444 బిలియన్ల నికర విలువతో ఉన్నారు.

### బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
## 2025లో ఆదాయం పెరుగుదల 65.0%

ముంబై, : ప్రముఖ ప్రెసిషన్ ఇంజనీరింగ్ మరియు తయారీ సంస్థ అయిన బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ , 2025 మార్చి 31న ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి దాని ఆడిటెడ్ కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాలను 2025 మే 14న జరిగిన దాని డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆమోదించింది.

పనితీరుపై బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ త్రిమాన్ చాండోక్ మాట్లాడుతూ "%ు%4 మరియు FY25 పూర్తి ఆర్థిక సంవత్సరం రెండింటికీ బలమైన పనితీరును ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. %ఖీ%25 కోసం కార్యకలాపాల నుండి మా ఆదాయం రూ. 924 కోట్లకు చేరుకుంది, ఇది కంపెనీ చరిత్రలో అత్యధిక ఆదాయాన్ని సూచిస్తుంది. ఇది FY24లో రూ. 560 కోట్ల ఆదాయాలతో పోలిస్తే 65.0% బలమైన వృద్ధిని ప్రతిబింబిస్తుంది. FY25లో, మా ప్రధాన వ్యాపారంలో స్థిరమైన డిమాండ్తో పాటు, రక్షణ, ఏరోస్పేస్ మరియు రైల్వేల వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల నుండి గణనీయమైన సహకారాలతో పాటు, మేము రూ. 270 కోట్ల ఆదాయాన్ని అందించాము. పూర్తి సంవత్సరానికి, మా EBITDA 110.8% పెరిగి రూ. 251 కోట్లకు చేరుకుంది తయారీ సామర్థ్యాలను ఉపయోగించడం మరియు పరిశ్రమలలో విజయవంతంగా వైవిధ్యపరచడం వంటి మా సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. అన్నారు.

### పార్టిసిపేటింగ్ పాలసీదారులకు
## బజాజ్ అలయంజ్ లైఫ్ 1,833 కోట్ల బోనస్

పుణె: భారతదేశపు దిగ్గజ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డు స్థాయిలో రూ. 1,833 కోట్ల బోనస్ ప్రకటించింది. సంస్థ చరిత్రలోనే ఇప్పటివరకు ఇదే అత్యధికం. 24 ఆర్థిక సంవత్సరానిలో ప్రకటించిన రూ. 1,383 కోట్లతో పోలిస్తే ఇది 32 శాతం అధికం. కంపెనీ యొక్క పార్టిసిపేటింగ్ (లాభంతో) పథకాల్లో ఇన్వెస్ట్ చేసిన 11.71 లక్షల మంది పాలసీదార్లకు దీనితో ప్రయోజనం చేకూరనుంది. వరుసగా 24 సంవత్సరాల నుంచి నిలకడగా వార్షిక బోనస్లు ప్రకటిస్తూ బజాజ్ అలయంజ్ లైఫ్ తమ కస్టమర్లకు మరింత ప్రయోజనాలు చేకూర్చడాన్ని కొనసాగిస్తోంది.

2025 మార్చి 31 నాటికి అమల్లో ఉన్న సంప్రదాయ పార్టిసిపేటింగ్ పాలసీలు గల పాలసీదార్లు ఈ బోనస్ను పొందడానికి అర్హులై ఉంటారు. పార్టిసిపేటింగ్ ఫండ్ కింద వచ్చిన మిగులు నుంచి ఈ మొత్తం ప్రకటించబడుతుంది. వైవిధ్యమైన జీవిత లక్ష్యాలను సాధించుకోవడంలో కస్టమర్లకు తోడ్పడే విధంగా రూపొందించిన బజాజ్ అలయంజ్ లైఫ్ ఏస్ (నాన్ లింక్డ్, పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్), బజాజ్ అలయంజ్ లైఫ్ ఏస్ అడ్వాంటేజ్ (నాన్ లింక్డ్, పార్టిసిపేటింగ్, లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్), బజాజ్ అలయంజ్ లైఫ్ ఎలీట్ అష్యూర్ (నాన్ లింక్డ్, పార్టిసిపేటింగ్, లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్) సహా వివిధ పార్టిసిపేటింగ్ ప్రోడక్టులను బజాజ్ అలయంజ్ లైఫ్ అందిస్తోంది. ఈ ప్లాన్ల పాలసీదార్లకు ఇతరత్రా ప్రయోజనాలతో పాటు బోనస్ ప్రయోజనం కూడా దక్కుతుంది.

"ఈ ఏడాది మేము అత్యధిక స్థాయిలో రూ. 1,833 కోట్ల వార్షిక పార్టిసిపేటింగ్బో నస్ను ప్రకటించామని తెలియజేసేందుకు సంతోషిస్తున్నాం. మా కస్టమర్లకు మెరుగైన ప్రయోజనాలను అందించడంలో తోడ్పడే వివేకవంతమైన మా పెట్టుబడి వ్యూహాలు, ఆర్థిక పునాదుల పటిష్టతను ఇది సూచిస్తుంది. పాలసీదార్లు తమ జీవిత లక్ష్యాలను ఆత్మవిశ్వాసంతో సాధించుకునేలా సహాయపడేలా, కస్టమర్-ఫస్ట్ సూత్రాన్ని పాటించే జీవిత బీమా సంస్థగా పనితీరు ఆధారిత పరిష్కార మార్గాలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ %ఒ% సీఈవో తరుణ్ చుగ్ తెలిపారు.

## ముంబయిలో ఇద్దరు టెర్రరిస్ట్ స్లీపర్ సెల్స్ అరెస్ట్

: ముంబయి విమానాశ్రయంలో ఐసిస్ స్లీపర్ సెల్ మెంబర్స్ అని భావిస్తున్న ఇద్దరిని ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఇండోనేసియా జకార్తా నుంచి మళ్లీ భారత్లోకి ప్రవేశిస్తున్న అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్ వాలా, తల్హాఖాన్లను రెండో నంబరు టెర్మినల్ వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. అనంతరం ఎన్ఐఏ వారిని అరెస్ట్ చేసింది. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్, సిరియా-ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను %చీ×ూ% ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు.
ఐసిస్ సానుభూతి పరులైన వీరు 2023లో ఉగ్రవాదుల కోసం పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ప్లోజివ్ డివైసెస్-ఐఈడి లు, ఇతర పేలుడు పదార్థాలు తయారు చేసినట్లు గుర్తించారు. అదే కేసులో 8 మంది ఐసిస్ సానుభూతిపరులను అరెస్టు చేయగా- వీరిద్దరు మాత్రం ఎన్ఐఏ కళ్లుగప్పి ఇండోనేషియా పారిపోయారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఐఈడీలు తయారుచేసిన ప్రదేశంలోనే బాంబు తయారీ వర్క్షాపులు కూడా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. వారిపై ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. వారి సమాచారం ఇస్తే ఒక్కొక్కరికి మూడు లక్షలు ఇస్తామని ఎన్ఐఏ ప్రకటించింది. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేయడం, హింస, ఉగ్రవాదం ద్వారా దేశంలో ఇస్లామిక్ పాలనను స్థాపించాలన్న ఐసిస్ ఎజెండా కోసం వీరు పనిచేసినట్లు అధికారులు తెలిపారు. భారత్లో శాంతి, మత సామరస్యాన్ని దెబ్బతీయాలని కుట్ర పన్నారని వివరించారు
మరోవైపు, దాదాపు రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తల సమయంలోనే ఎందుకు ముంబయి వచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఏన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వం లక్ష్య సాధన కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. కాగా, భారత్ ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడంలో ఈ అరెస్టులు కీలక ముందడుగు అని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, పహల్గాం పాశవిక దాడి చేసిన ఉగ్రవాదుల కోసం ఎన్ఐఏ బృందాలు జమ్ముకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్లోని కుప్వారా, శ్రీనగర్, గదర్బాల్, బారాముల్లా వంటి 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు.




## బిన్ లాడెన్‌ను అంతమొందించిన తరహాలో
# ఆపరేషన్ సిందూర్
### భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్పై భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన□డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ఉగ్రవాది బిన్ లాడెన్ను అమెరికా వేటాడి అంతమొందించిన ఘటనతో ఆపరేషన్ సిందూర్ను పోల్చారు. భారత్ మునుపెన్నడూ లేని విధంగా పాకిస్థాన్లోకి చొచ్చుకొని వెళ్లి మరీ ఉగ్రమూకలను ఏరిపారేసిందని చెప్పారు. 2 మే 2011న అమెరికా దళాలు ఇదేవిధంగా వ్యవహరించాయని లాడెన్ పేరు ప్రస్తావించకుండా ధన్కడ్ మాట్లాడారు."ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది. శాంతియుత వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉగ్రవాదుల్ని తుదముట్టించడం ద్వారా ఒక గ్లోబల్ బెంచ్ మార్కు సెట్ చేసింది" అని ఉత్తర్ప్రదేశ్లో జరిగిన ఓ కార్యక్రమంలో ధన□డ్ అన్నారు. భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసిందని, ఉగ్ర శిబిరాలకు మాత్రమే నష్టం వాటిల్లిందని చెప్పారు.
అమెరికా చరిత్రలో అత్యంత విషాద ఘటనగా మిగిలిన ఘటన- వరల్డ్ ట్రేడ్ సెంటర్పై 11 సెప్టెంబర్ 2001లో (9/11) అలై□దా జరిపిన ఉగ్ర దాడి. ఈ దాడిలో దాదాపు మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ సంఖ్యలో అమాయకులను పొట్టన పెట్టుకున్న అలై□ా అధినేత బిన్ లాడెన్ను 2011 మే 2న అమెరికా దళాలు ప్రత్యేక 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' చేసి హతమార్చాయి. యూఎస్ నేవీ సీల్ బృందం ప్రత్యేక కమాండో ఆపరేషన్ చేపట్టి అబోట్టాబాద్ కాంపౌండ్లో నక్కిన లాడెన్ను మట్టుబెట్టింది. ఈ అపరేషన్కు అప్పటి అగ్రరాజ్య అధ్యక్షుడు బరాక్ ఒబామా గ్రీన్సిగ్నల్ ఇచ్చారు.
'తుర్కియే ఆర్థిక వ్యవస్థ మెరుగుపరచడం- మనం భరించలేం'
దిగుమతుసు లేదా ప్రయాణం ద్వారా భారతదేశ ప్రయోజనాలకు విరుద్ధమైన దేశాల ఆర్థిక వ్యవస్థలకు ప్రజలు సహాయం చేయొద్దని జగ్దీప్ ధన్కడ్ అన్నారు. ముఖ్యంగా బిజినెస్, కామర్స్, పరిశ్రమలు భద్రతా సమస్యలతో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్కు- తుర్కియే, అజర్బైజాన్ మద్దతు ఇచ్చాయి. దీంతో ఆ దేశాలకు బాయ్కాట్ సెగ తాగింది. ఆ దేశాలతో వాణిజ్యం, పర్యటకాన్ని బహిష్కరించాలని సోషల్ మీడియా ట్రెండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే ధన్కడ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.
"మన ప్రయోజనాలకు విరుద్ధమైన దేశాలను మనం శక్తివంతం చేయగలమా? మనలో ప్రతి ఒక్కరూ ఆర్థిక జాతీయవాదం గురించి లోతుగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. దిగుమతి, ప్రయాణం ద్వారా అలాంటి దేశాల ఆర్థికాన్ని మెరుగుపరచడం ఇకపై మనం భరించలేము. ఆ దేశాలు సంక్షోభ సమయాల్లో మనకు వ్యతిరేకంగా ఉంటాయి" అని ధన్కడ్ అన్నారు

## హజ్ యాత్రికుల సౌకర్యాలను పరిశీలించిన భారత రాయబారి




రియాద్- సౌదీ అరేబియాలోని భారత రాయబారి డాక్టర్ సుహెల్ ఖాన్ గురువారం భారతీయ హజ్ యాత్రికుల సజావుగా ప్రయాణం కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు మరియు యాత్రికులు ఎదుర్కొంటున్న ఏవైనా సంభావ్య సవాళ్లను అర్థం చేసుకోవడానికి వారితో సమావేశమయ్యారు.
రియాద్లోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో డాక్టర్ ఖాన్ తనిఖీ పర్యటన చిత్రాలను పంచుకుంది, "రాయబారి డాక్టర్ సుహెల్ ఖాన్ ఈరోజు మక్కాలో వివిధ భారతీయ రాష్ట్రాల యాత్రికులను కలిశారు మరియు వారి సంక్షేమం మరియు ఆందోళనల గురించి అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం భారత యాత్రికుల సౌలభ్యం మరియు భద్రతను నిర్ధారించడానికి మరియు వారి ఆధ్యాత్మిక హజ్ ప్రయాణాన్ని ఇబ్బంది లేకుండా చేయడానికి కట్టుబడి ఉంది" అని పేర్కొంది.మరొక పోస్ట్లో, రాయబారి కార్యాలయం ఇలా పేర్కొంది, "రాయబారి ఖాన్ భారతీయ యాత్రికులకు సేవ చేయడానికి మక్కాలో ఏర్పాటు చేసిన వివిధ క్రియాత్మక డెస్కు, బ్రాంచ్ కార్యాలయాలు మరియు డిస్పెన్సరీలను తనిఖీ చేశారు. ఆయనతో పాటు కాన్సుల్ (హజ్) శ్రీ ముహమ్మద్ అబ్దుల్ జలీల్ మరియు ఇతర సమన్వయకర్తలు ఉన్నారు."
మక్కాలోని అజీజియాలో రవాణా ఏర్పాట్లను రాయబారి డాక్టర్ ఖాన్ మరియు కాన్సుల్ (హజ్) జలీల్ సమగ్రంగా సమీక్షించారని రాయబార కార్యాలయం పేర్కొంది. అజీజియా రవాణా సేవలు సజావుగా పనిచేస్తున్నాయని మరియు భారత హజ్ మిషన్ యాత్రికులకు వారి నివాసాల నుండి హరామ్ షరీఫ్కు 24 గంటల రవాణా సౌకర్యాన్ని కల్పిస్తోందని కూడా ఇది పేర్కొంది. ఈ సంవత్సరం భారతదేశం యొక్క మొత్తం హజ్ కోటా 175,000 మంది యాత్రికులు కావడం గమనార్హం. భారత యాత్రికుల మొదటి బ్యాచ్ మే 4న శ్రీనగర్ నుండి బయలుదేరింది. రియాద్లోని భారత రాయబార కార్యాలయంతో పాటు, జెద్దాలోని భారత కాన్సులేట్ జనరల్ కూడా చక్కగా వ్యవస్థీకృత మరియు సమగ్రమైన హజ్ ఆపరేషన్ను నిర్ధారించడానికి అనేక అదనపు చర్యలను చేపట్టింది.

# పాక్ ఉగ్రవాదంపై దౌత్య యుద్ధం
### అఖిలపక్ష బృందాల ప్రపంచ పర్యటన - మిత్రదేశాలు, ఐరాస భద్రతా మండలి సభ్యదేశాల్లో పర్యటన
### విపక్షం నుంచి శశిథరూర్, కనిమొళి, సుప్రియా సూలేలకు సారథ్య బాధ్యతలు




న్యూఢిల్లీ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై దౌత్య యుద్ధానికి భారత్ సిద్ధమైంది. ఇందుకోసం ఏడు అఖిలపక్ష బృందాలను కీలక మిత్రదేశాలు, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్యదేశాలకు పంపనుంది. ఒక్కో బృందంలో ఐదుగురు సభ్యులు ఉంటారు. ఈ బృందాల విదేశీ పర్యటన మే 23 లేదా 24న ప్రారంభమయ్యే అవకాశం ఉంది.
పది రోజుల పర్యటనలో భాగంగా ఒక్కో అఖిలపక్ష బృందం దాదాపు ఐదు నుంచి ఎనిమిది దేశాలకు వెళ్లనుందని సమాచారం. ఈ అంశంపై శనివారం ఉదయం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. దాని ప్రకారం- ఏడు అఖిలపక్ష బృందాలకు బీజేపీ ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజయంత్ పాండా, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, జేడీయూ ఎంపీ సంజయ్ ఝా, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే సారథ్యం వహిస్తారని తెలిపింది. వీరిలో నలుగురు ఎన్డీఏ కూటమికి చెందిన వారు కాగా, మిగతా ముగ్గురు విపక్ష ఇండియా కూటమి నేతలు ఉన్నారు.
**శశిథరూర్ పేరును ప్రస్తావించని కాంగ్రెస్ వర్గాలుబీ** అఖిలపక్ష బృందాల కోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలను కేంద్ర ప్రభుత్వం ఆచితూచి ఎంపిక చేసింది. అన్ని పార్టీలకూ ఈ బృందాల్లో చోటు కల్పించింది. ఎంపీలను ఎంపిక చేసే క్రమంలో రాజకీయ పార్టీల సిఫారసులను కూడా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ పరిగణనలోకి తీసుకుంది. కాంగ్రెస్ ఎంపీల ఎంపికపై చర్చించేందుకు పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్సభ విపక్ష నేత రాహుల్గాంధీలతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు మాట్లాడారని సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కాంగ్రెస్ తరఫున మాజీ కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ, కాంగ్రెస్ లోక్సభా పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్, రాజ్యసభ ఎంపీ సయ్యద్ నసీర్ హుస్సేన్, లోక్సభ ఎంపీ రాజా బ్రార్లకు అఖిలపక్ష బృందాలలో చోటు దక్కిందన్నారు. అయితే శశిథరూర్ పేరును కాంగ్రెస్ పార్టీ వర్గాలు ప్రస్తావించకపోయినా కమిటీలోకి తీసుకున్నారు.
**ఇదొక గొప్ప గౌరవం- దేశం కోసం పిలిస్తే కాదని చెప్పలేను : శశిథరూర్ బీ** "భారత్ తరఫున విదేశాల్లో పర్యటించనున్న ఒక అఖిలపక్ష బృందానికి సారథ్యం వహించమని నన్ను కోరినందుకు చాలా సంతోషంగా ఉంది. దేశం కోసం ప్రాతినిధ్యం వహించడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. మా బృందం ఐదు ప్రధాన మిత్రదేశాల రాజధానుల్లో పర్యటిస్తుంది. అక్కడ జరిగే కార్యక్రమాల్లో పాల్గొని భారత్ వాణిని వినిపిస్తుంది. ఇటీవలే జరిగిన పరిణామాలు, ఘటనల గురించి వివరిస్తుంది. దేశ ప్రయోజనాల కోసం పిలిస్తే నేను కాదని చెప్పలేను. జైహింద్" అంటూ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఒక పోస్ట్ పెట్టారు.
**దేశం తరఫున విదేశీ పర్యటనకు వెళ్లబోతున్నాం : సుప్రియా సూలే :** "దేశం కోసం మేమంతా ఏకమయ్యాం. దేశం తరఫున త్వరలోనే విదేశీ పర్యటనకు వెళ్లబోతున్నాం. ఒక అఖిల పక్ష బృందంలో ఉండమని నన్ను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కోరారు. అందుకు అంగీకారం తెలిపాను. ఆపరేషన్ సిందూర్ ఎందుకు చేపట్టాల్సి వచ్చింది? పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం భారత్పై ఎలాంటి ప్రభావం చూపుతోంది? అనే వివరాలను మేం అంతర్జాతీయ వేదికలపై చెబుతాం" అని ఒక అఖిలపక్ష బృందానికి సారథ్యం వహించనున్న ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే మీడియాకు తెలిపారు.
ఉగ్రవాదంపై భారత్ పోరు- అంతర్జాతీయ సమాజానికి సందేశం
"ఉగ్రవాదంపై అన్ని మార్గాల్లో భారత్ రాజీలేకుండా జరుపుతున్న పోరు గురించి అఖిలపక్ష బృందాలు అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాయి. ఉగ్రవాదాన్ని భారత్ కించిత్తు కూడా సహించదనే విషయాన్ని తేల్చిచెబుతాయి. ప్రతి అఖిలపక్ష బృందంలో ప్రఖ్యాత దౌత్యవేత్తలు భాగంగా ఉంటారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ ఇకపైనా పోరును కొనసాగిస్తుందనే సందేశాన్ని ప్రపంచానికి చాటిచెబుతారు. కీలక మిత్రదేశాలతో పాటు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్యదేశాలకు అఖిలపక్ష బృందాలు వెళ్తాయి" అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ పేర్కొంది. "ఈ నెలాఖరులో విదేశీ పర్యటనకు వెళ్లనున్న అఖిలపక్ష బృందాలు భారతదేశ ఐక్యతకు నిదర్శనాలు. రాజకీయాలతో సంబంధం లేకుండా భారత్లోని రాజకీయ పార్టీలన్నీ ఏకమయ్యాయి. దేశ ప్రయోజనాల కోసం రాజకీయ విభేదాలను పక్కన పెట్టాయి" అని పేర్కొంటూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు.

## భారత్ సైన్యానికి పాక్లో చేరుకోలేని ప్రాంతం ఏదీ లేదు
### నియంత్రణ రేఖ వెంబడి తంగ్ధర్ సెక్టార్లో జమ్ముకశ్మీర్ ఎల్ జీ మనోజ్ సిన్హా పర్యటన
### సైనికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఎల్ జి




న్యూఢిల్లీ : భారత సాయుధ దళాలకు పాకిస్థాన్లో చేరుకోలేని ప్రాంతం అంటూ ఏదీ లేదని జమ్ముకశ్మీర్ ఎల్జీ మనోజ్ సిన్హా అన్నారు. శనివారం నియంత్రణ రేఖ వెంబడి ఉన్న తంగ్ధర్ సెక్టార్లో సైనిక సిబ్బందితో ఎల్జీ మనోజ్ సిన్హా మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. భారత్ను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడంపై పాకిస్థాన్కు వార్నింగ్ ఇచ్చారు.'భారత సాయుధ దళాల ధైర్యాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఆ తర్వాత వాళ్లు (పాకిస్థాన్) ఎప్పుడూ యుద్ధానికి అనుకూలంగా లేమని, శాంతియుతంగా జీవించాలనుకుంటున్నామని ప్రపంచ మొత్తానికి విజ్ఞప్తి చేయడం ప్రారంభించారు. ప్రపంచంలోనే మనం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం. మరికొన్ని రోజుల్లో నాలుగో స్థానానికి ఎదగాలని అనుకుంటున్నాం. అభివృద్ధి చెందిన భారత్ అనే కలను నిజం చేసుకునేందుకు మనం ముందుకు సాగుతున్నాం. కానీ పాకిస్థాన్ మాత్రం రుణం అనే బలంతో మానవత్వాన్ని నాశనం చేయాలనే ప్రయత్నంలో ఉంది. మనం ఇచ్చిన ప్రతిస్పందనతో పాక్ గుణపాఠం నేర్చుకుందని నేను అనుకుంటున్నా. భారత సైన్యానికి పాకిస్థాన్లో ఏ ప్రాంతాన్ని అయినా టార్గెట్ చేయగలదు. ధైర్యం, సామర్థ్యం, దేశం పట్ల ఉన్న మీ అంకితభావానికి సెల్యూట్ చేస్తున్నా. అలాంటి సంక్షోభం వచ్చినప్పుడల్లా, మన దేశం మీలాంటి వీరుల చేతుల్లో సురక్షితంగా ఉందని ప్రజలు తెలుసుకోవాలి' అని మనోజ్ సిన్హా అని అన్నారు.
శుక్రవారం కూడా తంగ్ధర్ సెక్టార్లోని సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించి పాకిస్థాన్ దాడుల వల్ల ఏర్పడిన నష్టాన్ని ఎల్జీ మనోజ్ సిన్హా అంచనా వేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 'పాక్ కాల్పుల కారణంగా ఈ ప్రాంతంలో అనేక ఇళ్లు, వాణిజ్య భవనాలు నాశనమయ్యాయి. నేను సీనియర్ అధికారులతో కలిసి ఆ ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని నా కళ్లతో చూశా. అక్కడి వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి ప్రజలతో మాట్లాడను. అధికారులు అంచనాల ఆధారంగా తక్షణ సహాయం అందిస్తున్నాం. కొంతమందికి పునరావాసం కల్పించాల్సి ఉంది. కానీ ఆ సాయం సరిపోదని నేను భావిస్తున్నా' అని విలేకరులతో చెప్పారు.ల

# న్యాయమూర్తులు వాస్తవాలను విస్మరించకూడదు
### సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్



న్యూఢిల్లీ : న్యాయమూర్తులు సామాజిక వాస్తవాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) సత్కార కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, సామాజిక వాస్తవాలను అర్థం చేసుకోవడంలో, వాటికి ప్రతిస్పందించడంలో న్యాయమూర్తుల కీలకపాత్రను నొక్కి చెప్పారు.
ఇటీవలే 52వ చీఫ్ జస్టిస్గా బాధ్యతలు చేపట్టిన బీఆర్ గవాయ్ను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) సత్కరించింది. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ, 'మానవ అనుభవాల సంక్లిష్టతను విస్మరిస్తూ, నేటి న్యాయవ్యవస్థ చట్టపరమైన విషయాలను కఠినమైన నలుపు-తెలుపు పదాలతో చూడకూడదని' చెప్పారు.
**సంకోచించా! :** "న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టడానికి మొదట్లో నేను చాలా సంకోచించాను. కానీ మా నాన్న ఓ విషయం చెప్పారు. 'న్యాయవాదిగా ఉండడం వల్ల బాగా డబ్బులు వస్తాయి. కానీ న్యాయమూర్తిగా పనిచేయడం వల్ల సామాజిక, ఆర్థిక న్యాయం పట్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్కున్న దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి వీలు కలుగుతుందని' మా తండ్రి నొక్కి చెప్పారు. అందుకే మా నాన్న సలహాకు కట్టుబడి ఉండాలని నిర్ణయించుకున్నాను" అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.
**సుదీర్ఘ అనుభవం :** జస్టిస్ బీఆర్ గవాయ్ హైకోర్టు న్యాయమూర్తిగా 22 సంవత్సరాలు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 6 సంవత్సరాలు పనిచేశారు. న్యాయవ్యవస్థలో ఉన్నవారు ఒంటరిగా ఉండాలని, ప్రజలతో సంబంధాలు పెట్టుకోకూడదు అనే భావాలను చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ తోసిపుచ్చారు. న్యాయమూర్తులు అందరితో కలిసి ఉండాలని చెప్పారు.
**మహిళలకు ప్రాధాన్యం:** న్యాయ నియామకాల్లో మహిళలకు, అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం పెరగాలని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, వివిధ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు హాజరైన ఓ ముఖ్యమైన సమావేశాన్ని జస్టిస్ గవాయ్ గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో ఇప్పటి వరకు న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యం లేని, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న వర్గాలకు చెందిన అభ్యర్థులకు సరైన అవకాశం కల్పించాలని జస్టిస్ చంద్రచూడ్ కోరారు.
అత్యంత నైపుణ్యం ఉన్న మహిళా న్యాయవాదులను కచ్చితంగా గుర్తించి, ప్రోత్సహించాలని చీఫ్ జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ ప్రయత్నం కచ్చితంగా విజయవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
న్యాయవ్యవస్థలోని ఖాళీల భర్తీ సమస్యను కూడా జస్టిస్ గవాయ్ ప్రస్తావించారు. సరిపడ న్యాయమూర్తులు లేకపోవడం వల్ల పెండింగ్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. కనుక నియామకాలను వేగవంతం చేయడంలో సహకార విధానాన్ని అవలంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ బీఆర్ గవాయ్ కర్ణాటకలోని అత్యంత వెనుకబడిన, అణగారిన సమాజానికి చెందినవారు.

# వలసదారులతో రియాలిటీ షో..
### అమెరికా పౌరసత్వం పొందడానికి ప్రభుత్వం ఓ అవకాశం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అయితే అలాంటివారు అమెరికా పౌరసత్వం పొందడానికి ప్రభుత్వం ఓ అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది . అందుకోసం ఎన్నడూ లేనివిధంగా ఓ రియాలిటీ షో ఏర్పాటుచేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ అంశం పరిశీలనలో ఉందని డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది. "పరిశీలన దశలో ఉన్న ఈ ప్రతిపాదన ఇంకా ఆమోదం కానీ, తిరస్కరణ కానీ పొందలేదు. ఇప్పటివరకు ఉన్న విధివిధానాలను దాటి వ్యవహరించాలనుకుంటున్నాం" అని ప్రజావ్యవహారాల విభాగం వెల్లడించింది. ఈ ప్రతిపాదిత షోలో పోటీదారులు అమెరికాపై తమ దేశభక్తిని చాటుకునేలా పోటీలు ఉంటాయని తెలుస్తోంది. ఈ పోటీలో పాల్గొనే వలసదారులు గోల్డ్ రష్, కార్ అసెంబ్లీ వంటి టాస్కు పూర్తి చేయాల్సి ఉంటుందని సమాచారం. "ఇది వలసదారులను ఉద్దేశించి నిర్వహించే హంగర్ గేమ్ కాదు" అని అధికారులు వెల్లడించారు.
ఎల్లిస్ ఐలాండ్లో ప్రారంభం కానున్న ఈ షోలో ఎపిసోడ్కు ఒకరిని చొప్పున ఎలిమినేట్ చేసే అవకాశం ఉంది. విజయం సాధించిన వారికి అమెరికా పౌరసత్వం లభించే అవకాశం ఉంటుంది. ట్రంప్ ప్రభుత్వం వివిధ వర్గాలకు చెందిన వలసదారులకు తాత్కాలిక రక్షణ హోదా ను రద్దు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ షో గురించి వార్తలు వస్తున్నాయి. యుద్ధం, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర అసాధారణ పరిస్థితుల వల్ల సురక్షితంగా స్వదేశానికి తిరిగి వెళ్లలేని విదేశీ పౌరుల కోసం టీపీఎస్ మంజూరుచేస్తుంటారు. ఇదిలాఉంటే.. ఈ వార్తల వేళ అత్యంత ప్రజాదరణ పొందిన స్క్విడ్గేమ్ సిరీస్ గుర్తుకువస్తోంది. జీవితంలో సర్వస్వం కోల్పోయి, అప్పులపాలైన 456 మందిని ఒక రహస్య దీవికి తీసుకెళ్తారు. అక్కడ రెడ్లైట్ గ్రీన్లైట్, టగ్ ఆఫ్ వార్ లాంటి చిన్నపిల్లలు ఆడుకొనే ఆటల పోటీలు నిర్వహిస్తారు. ఇలాంటివి మొత్తం ఆరు పోటీలుంటాయి. చివరగా వచ్చే ఆట పేరే 'స్క్విడ్ గేమ్'. ఇప్పటికే రెండు సీజన్లు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోగా ఇప్పుడు మూడో సీజన్ వచ్చేస్తోంది

# మేము అణ్వాయుధ బెదిరింపులకు భయపడం
### ప్రధాని మోడీ ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదు - దేశాన్ని సురక్షితంగా ఉంచే పని ప్రధాని చేశారు
### 2014 కి ముందు, రోజూ ఉగ్రదాడులు జరిగేవి - అప్పటి ప్రభుత్వంలో ఎవ్వరూ స్పందించేవారు కాదు - ప్రస్తుతం మోడీ ప్రతీ అంశంపై స్పందిస్తున్నారు - కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



భారతదేశాన్ని అభివృద్ధి చేయడంలో ప్రధాని మోడీ ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దేశాన్ని సురక్షితంగా ఉంచే పని ప్రధాని మోడీ చేశారన్నారు. గాంధీనగర్ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 2014 కి ముందు, ప్రతిరోజూ ఉగ్రవాద దాడులు జరిగాయని.. కానీ అప్పటి ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు అలా కాదని శత్రు దేశానికి తగిన సమాధానం చెబుతామన్నారు. సైన్యం ఇటుకలకు రాళ్లతో ప్రతిస్పందించిందని అన్నారు. సైన్యం కారణంగా తాము గర్వంగా తలలు పైకెత్తామన్నారు. అణు ముప్పుకు తాము భయపడటం లేదని మరోసారి వ్యాఖ్యానించారు.
ఆపరేషన్ సిందూర్ గురించి అమిత్ షా మరోసారి మాట్లాడారు. భారత వైమానిక దళం పాకిస్థాన్ లోకి 100 కిలోమీటర్లు ప్రవేశించి దాడులు చేసిన విధానాన్ని గుర్తు చేశారు. " మేము అణ్వాయుధ బెదిరింపులకు భయపడము. బార్డర్ నుంచి100 కిలోమీటర్ల లోపల దాడులు చేశాం. పాకిస్థాన్ వైమానిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. మన వాయు రక్షణ వ్యవస్థ చాలా బలంగా ఉంది. దీన్ని చూసి ప్రస్తుతం పాకిస్థాన్ భయపడుతోంది. 2014 కి ముందు ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చేవారు.
వాళ్ళు మన వాళ్ళని చంపి వెళ్ళిపోయేవారు. కానీ గత ప్రభుత్వం ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఉగ్రవాదులు మూడు పెద్ద దాడులకు పాల్పడ్డారు. ఇటీవల పాకిస్థాన్ స్పాన్సర్ చేసిన ఉగ్రవాదులు పహల్గామ్పై దాడి చేశారు. కానీ ప్రతి దాడిపై ప్రధాని మోడీ స్పందించారు. ఈ రోజు ప్రపంచం మొత్తం ఆశ్చర్యంగా చూస్తుంది. పాకిస్థాన్ మాత్రం భయంతో వణుకుతోంది." అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

### వలసలదారుల బహిష్కరణకు వ్యతిరేకంగా సుప్రీం తీర్పు సరికాదు : ట్రంప్

వాసింగ్టన్: వలసదారుల బహిష్కరణ కేసులో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వెనెజులాకు చెందిన గ్యాంగ్ను బహిష్కరించేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుతగలడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా ఒక పోస్టు పెట్టారు. 'మన దేశంలోకి చట్టవిరుద్ధంగా వచ్చిన వారిని బలవంతంగా పంపడాన్ని అనుమతించమని సుప్రీంకోర్టు ఇప్పుడే తీర్పునిచ్చింది. వారిలో అనేకమంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు, నేరస్థులు ఉన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో వారిని చట్టబద్ధంగా దేశం నుంచి పంపించేందుకు చాలా సంవత్సరాలు పడుతోంది. ఈలోపు వారు దేశంలో అనేక నేరాలకు పాల్పడతారు. ఇది అమెరికన్లకు హాని కలిగిస్తోంది. కోర్టు తీర్పు మరింతమంది నేరస్థులను మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రోత్సహిస్తున్నట్లే అవుతోంది. వారు ఇక్కడికి వచ్చి విధ్వంసం సృష్టిస్తారు. గత అధ్యక్షుడు జో బైడెన్ లక్షలాది మంది క్రిమినల్స్ను అక్రమంగా మన దేశంలోకి రావడానికి అనుమతించారు. వారిని బయటకు పంపిచేందుకు మాత్రం మనం సుదీర్ఘమైన చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలి. మన దేశాన్ని రక్షించడానికి ప్రయత్నించిన జస్టిస్ అలిటో, జస్టిస్ థామస్లకు కృతజ్ఞతలు. ఇది అమెరికాకు చెడ్డ, ప్రమాదకరమైన రోజు' అని ట్రంప్ పేర్కొన్నారు.
1798 నాటి ఏలియన్ ఎనిమీస్ యాక్ట్ను వినియోగించి అమెరికాలో ఉంటున్న వెనెజులాకు చెందిన గ్యాంగ్ను బహిష్కరించాలని ట్రంప్ ప్రయత్నించారు. ఈ చర్యలకు అక్కడి సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. వారి బహిష్కరణను చట్టబద్ధంగా సవాలు చేయడానికి వారికి తగినంత సమయం ఇవ్వాలని సుప్రీం తీర్పునిచ్చింది. దీనిపైనే ట్రంప్ తాజాగా స్పందించారు.

# మెగా 157లో నయన్



చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ చమెగా157 త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది, చాలా కాలం తర్వాత చిరంజీవి కంప్లీట్ హ్యూమరస్ రోల్ లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన సమర్పణలో ఈ చిత్రం రూపొందనుంది. మ్యాసీవ్ ఎంటర్‌టైనర్స్‌ని క్రియేట్ చేయడంలో, వినూత్నమైన ప్రమోషన్లను రూపొందించడంలో పేరుపొందిన అనిల్ రావిపూడి మరోసారి తన మార్క్ చూపించారు. సంక్రాంతికి వస్తున్నాం విజయంతో దర్శకుడు #మెగా157 ప్రమోషన్స్‌కు తన సిగ్నేచర్ టచ్, ఒరిజినాలిటీని తీసుకువస్తున్నారు. చిరంజీవికి జోడిగా నయనతారను హీరోయిన్‌గా పరిచయం చేయడానికి అనిల్ రావిపూడి న్యూ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో నయనతార తన టీంతో తెలుగులో మాట్లాడటం, కారు ప్రయాణంలో చిరంజీవి క్లాసిక్ పాటలు వినడం, స్క్రిప్ట్‌ను చదవడం, చిరు ఐకానిక్ డైలాగ్‌లలో ఒకదాన్ని చెప్పడం ఆకట్టుకుంది. ఫైనల్ గా, అనిల్ రావిపూడి ఆమెతో కలిసి న్యూస్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత చిరంజీవితో నయనతార మూడవసారి కలిసి పనిచేస్తున్న చిత్రం మెగా157. ఈ యూనిక్ ప్రోమోలో ఆమె కనిపించడం రావిపూడి క్రియేటివిటీకి నిదర్శనం. ఈ వీడియో నయనతార పాత్ర యొక్క హిలేరియస్ నేచర్ ని సూచిస్తుంది. నయనతార కోసం అనిల్ రావిపూడి ఒక అద్భుతమైన పాత్రను రాశారు, ఇది రిఫ్రెషింగ్‌గా, మెమరబుల్‌గా ఉంటుంది. చిరంజీవి, నయనతారల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ అవుతుంది. అనౌన్స్ మెంట్ నుండి సాంకేతిక బృందాన్ని పరిచయం చేయడం, నయనతారను లీడ్ యాక్ట్రెస్‌గా ప్రకటించడం వరకు జరిగిన ప్రతి ప్రమోషన్ వినూత్నంగా, ఆకట్టుకునేలా సాగుతోంది. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కావడానికి టార్గెట్ గా పెట్టుకున్నారు. దర్శకుడు కొత్త ప్రమోషనల్ వీడియో ద్వారా "సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం"అని చెప్పడంతో మరోసారి కన్ ఫర్మ్ చేశారు.

# జూన్ 12న థియేటర్లలో 'హరి హర వీరమల్లు'



ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో 'హరి హర వీరమల్లు' ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఈ చిత్రం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, రెండు పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మూడవ గీతాన్ని ట్రైలర్‌తో పాటు ఆవిష్కరించడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. ట్రైలర్ విడుదలతో అంచనాలు నూతన శిఖరాలకు చేరుకుంటాయని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది. అత్యద్భుత స్థాయిలో రూపొందించబడుతోన్న 'హరి హర వీరమల్లు' చిత్రం తుదిదశకు చేరుకుంది. నిర్మాణాంతర కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. వీఎఫ్ఎక్స్, సౌండ్ డిజైన్, డబ్బింగ్ పనులతో మెరుపు వేగంతో తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఆలస్యాల మధ్య పగ్గాలు చేపట్టిన దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, కొద్ది నెలలుగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ప్రతి విభాగాన్ని పర్యవేక్షిస్తూ, వెండితెరపై మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు అందించడానికి కృషి చేస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఛాయగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. చిత్ర బృందం ఎక్కడా రాజీ పడకుండా, ప్రపంచం మెచ్చే గొప్ప చిత్రంగా మలచడానికి కృషి చేస్తోంది. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు భాగమయ్యారు.

# 'శుభం' లాంటి మంచి చిత్రాలని తీసి కుటుంబ ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించాలి



ట్రాలా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రముఖ నటి సమంత నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియా కొంతం, శ్రావణి లక్ష్మీ, షాలినీ కొండెపూడి, వంశీధర్ వంటి వారు ప్రధాన పాత్రలుగా పోషించిన ఈ చిత్రాన్ని ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. ఈ మూవీ మే9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతూ రెండో వారంలోకి అడుగు పెట్టేసింది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. నటి, నిర్మాత సమంత మాట్లాడుతూ .. 'పది శాతం సక్సెస్ రేట్ ఉన్న ఈ ఇండస్ట్రీలోకి ఎలా వచ్చానా? అన్నది ఇప్పుడు నాకు అర్థం అవుతోంది. 'శుభం' మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరితో నవ్వులు, సంతోషం కనిపిస్తోంది. ఇదే అసలైన సక్సెస్. ఇలాంటి ఆనందం చూడటానికే నిర్మాతలు ఇంకా ఇంకా సినిమాలు తీస్తూనే ఉంటారు. నాకు ఈ మూవీ చూస్తే నా సమ్మర్ హాలీడేస్ గుర్తుకు వచ్చాయి. పిల్లల్ని సినిమాలకు తీసుకు వెళ్లేందుకు మా అమ్మ ఎంత కష్టపడిందో నాకు తెలుసు. ఓ మూవీని మా ఫ్యామిలీ అంతా కలిసి చూసిన రోజులన్నీ నాకు మళ్లీ గుర్తుకు వచ్చాయి. అవన్నీ నిన్నే జరిగినట్టుగా అనిపించాయి. 'శుభం'తో అందరినీ మళ్లీ పాత రోజుల్లోకి తీసుకెళ్లాం. మేం ఇలాంటి మంచి చిత్రాలను తీసి ఫ్యామిలీస్‌ను థియేటర్లకు రప్పించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాం. మీ తీపి జ్ఞాపకాల్ని మళ్లీ మీకు గుర్తు చేస్తూనే ఉంటాం.. అదే మా ట్రాలాలా లక్ష్యం. దాని కోసం ఎంతైనా కష్టపడుతూనే ఉంటాం. నటిగా ఉంటే లాస్ట్‌గా వస్తాం.. ఫస్ట్ వెళ్లిపోతాం. హీరోయిన్‌గా ఉన్నప్పుడు కేవలం నా పాత్ర గురించే ఆలోచించేదాన్ని. కానీ నిర్మాతగా అసలు కష్టాల్ని తెలుసుకున్నాను. సినిమా రిలీజ్‌కు ముందు మూడు రోజులు ఏ ఒక్కరూ నిద్రపోలేదు. అంతలా కష్టపడ్డ నా టీంకు సక్సెస్ రావాలని, క్రెడిట్ దక్కాలని కోరుకున్నాను. ఇప్పుడు వస్తున్న ప్రేమ, అభిమానం, ప్రశంసలు అన్నింటికీ వాళ్లే కారణం. రాజ్ అండ్ హిమాంగ్‌లే ట్రాలాలా బ్యాక్ బోన్‌లా నిలుచున్నారు. ప్రవీణ్ చాలా మంచి వ్యక్తి. ఆయనెప్పుడూ ట్రాలాలాలో ఓ భాగం. వసంత్ ఎప్పుడూ మా బ్యానర్‌లో భాగస్వామి. ఎడిటర్ ధర్మేంద్రకి థాంక్స్అని అన్నారు.

# ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా సర్ ప్రైజ్ ఇవ్వబోతోన్న హృతిక్ రోషన్

నార్త్, సౌత్ అన్న తేడా లేకుండా వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి వచ్చి చిత్రాలపై అందరి దృష్టి పడుతుంది. ఇక ఈ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2'లో కబీర్ పాత్రతో తిరిగి బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఇక ఈ చిత్రంలో



మ్యాన్ ఆఫ్ మాసెస్ కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ బర్త్ డే (మే 20) సందర్భంగా అప్‌డేట్ రాబోతుందని హృతిక్ రోషన్ హింట్ ఇచ్చారు. ఈ మేరకు హృతిక్ ట్వీట్ చేస్తూ.. 'హే తారక్, ఈ సంవత్సరం మే 20న ఏ అప్‌డేట్ రాబోతోందో? అసలు ఏం జరగబోతుందో నీకు తెలుసా? నువ్వు అస్సలు ఊహించలేవు.. మీరంతా సిద్ధంగా ఉన్నారా?' హైప్ పెంచేశారు. హృతిక్ అలా ట్వీట్ వేశాడో లేదో ఇలా ఒక్కసారిగా ట్విట్టర్‌ను షేక్ చేసింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ 'వార్ 2'పై ఇప్పుడు వరల్డ్ వైడ్‌గా క్రేజ్ నెలకొన్న సంగతి తెలిసిందే. ఇండియన్ సూపర్ స్టార్లైన హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను ఒకే చిత్రంలో నటిస్తుండటంతో ప్రపంచ వ్యాప్తంగా హైప్ ఏర్పడింది. ఈ చిత్రం ఆగస్టు 14, 2025న హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానుంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు వచ్చిన సంగతి తెలిసిందే.

## ప్రవీణ్ కెరీర్‌కు మరో మైలురాయి 'బకాసుర రెస్టారెంట్'



పలు విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్.జే. శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు మారుతి ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ "భకాసుర రెస్టారెంట్ త్వరలో మీ ముందుకు రాబోతుంది. మా ట్రైలర్ మారుతి చేతుల మీదుగా విడుదల కావడం హ్యాపీగా ఉంది. ఆయన దర్శకత్వంలో వచ్చిన ప్రేమకథా చిత్రం నా కెరీర్ సెట్ కావడానికి ఎంతో ఉపయోగపడింది. మరోసారి ఆయన నా సినిమా ట్రైలర్‌కు రావడం ఆనందంగా ఉంది. ఆయనకు నా కృతజ్ఞతలు' అన్నారు.

## 'ఓ భామ అయ్యో రామ' లిరికల్ సాంగ్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఈ చిత్రం థియేటర్‌లో సందడి చేయనుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం



టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'రామచంద్రుడే' అంటూ కొనసాగే ఓ బ్యూటిఫుల్ పెళ్లి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. హీరో, హీరోయిన్‌పై అందమైన విజువల్స్‌తో మోస్ట్ బ్యూటిఫుల్‌గా చిత్రీకరించిన ఈ పెళ్లి సాంగ్‌కు శ్రీ హర్ష ఈమని, పార్థు సన్నిధిరాజు సాహిత్యం అందించగా, టిప్పు అండ్ హరిణి టిప్పు ఈ సాంగ్‌ను పాడారు. రథన్ ఈ పాటకు ఎంతో ప్లెజెంట్ సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఈ పెళ్లి పాట తప్పకుండా అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇప్పటి వరకు తెలుగు సినిమాల్లో వచ్చిన ఉత్తమమైన పెళ్లి పాటల్లో తప్పకుండా మా రామచంద్రుడే సాంగ్ కూడా ముందు వరుసలో ఉంటుంది.. రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి.

## 'కన్నప్ప' కామిక్ బుక్ ఫైనల్ చాప్టర్ కాన్సెప్ట్



డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషనల్ కార్యక్రమాలు ఉవ్వెత్తున కొనసాగుతున్నాయి. టీజర్‌లు, పాటలు సినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది.

## 'ఏస్' తెలుగు హక్కుల్ని సొంతం చేసుకున్న శ్రీ పద్మిణి సినిమాస్



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి చిత్రాలపై ఆడియెన్స్ దృష్టి ఎక్కువగా ఉంటుంది. విజయ్ సేతుపతి నుంచి సినిమా వస్తుందంటే అందులో మంచి కాన్సెప్ట్, ఎమోషనల్ కంటెంట్ ఉంటుందని అంతా ఫిక్స్ అవుతారు. అలాంటి విజయ్ సేతుపతి హీరోగా, రుక్మిణి వసంత్ హీరోయిన్ గా అరుముగ కుమార్ తెరకెక్కించిన చిత్రం 'ఏస్'. ఈ మూవీని 7%జూ% ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ మీద అరుముగ కుమార్ నిర్మించారు. ఈ మూవీ తెలుగు హక్కుల్ని శ్రీ పద్మిణి సినిమాస్ దక్కించుకుంది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ 'ఏస్' సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయబోతున్నారు. విజయ్ సేతుపతి 'ఏస్' కోసం ప్రముఖ ప్రొడక్షన్ కంపెనీలు పోటీ పడినా కూడా మంచి రేటుకి శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ చేజిక్కించుకుంది. బి. శివ ప్రసాద్ దర్శక, నిర్మాణంలో ఇది వరకు 'రా రాజా' అనే సినిమా ఆడియెన్స్ ముందుకు వచ్చి మెప్పించిన సంగతి తెలిసిందే.విజయ్ సేతుపతి 'ఏస్' సినిమాను తమిళం, తెలుగు భాషల్లో మే 23న రిలీజ్ చేయబోతున్నారు. ఇక ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరణ్ సంగీతాన్ని అందించగా.. సామ్ సీఎస్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌ను సమకూర్చారు.

## 'ఎన్టీఆర్-నీల్' మూవీ నుంచి బర్త్ డేకి నో అప్‌డేట్

ప్రపంచవ్యాప్తంగా భారీ క్రేజ్‌ను దక్కించుకున్న మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్.. కేజీయఫ్ సిరీస్, సలార్ వంటి సంచలనాత్మక బ్లాక్‌బస్టర్‌లను అందించిన మావెరిక్ మేకర్ ప్రశాంత్ నీల్‌తో కలిసి సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి వర్కింగ్ టైటిల్‌గా ఎన్టీఆర్ నీల్ అని పేరు పెట్టారు. ఇప్పటికే ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా అప్డేట్ ఉంటుందని అభిమానులు ఆశించారు. కానీ బర్త్ డే సందర్భంగా ఎన్టీఆర్



నీల్ నుంచి ఎటువంటి అప్డేట్ ఉండదని మేకర్లు క్లారిటీ ఇచ్చారు. ఎందుకంటే ఎన్టీఆర్ నటించిన 'వార్ 2' నుంచి అప్డేట్ రానుండటంతో మేకర్లు ఎన్టీఆర్ నీల్ అప్‌డేట్‌ను పోస్ట్ పోన్ చేశారు. మళ్లీ సరైన సమయాన్ని చూసి మాస్ మిస్సైల్‌ను దించుతామని మేకర్లు హామీ ఇచ్చారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్-ప్యాక్డ్ మూవీని జూన్ 25, 2026న రిలీజ్ చేయనున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, ఇతర భాషలలో విడుదల కానున్న ఈ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారీ యాక్షన్ సన్నివేశాలతో, అత్యంత భారీ ఎత్తున ఈ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్‌లకు ప్రసిద్ధి చెందిన ప్రశాంత్ నీల్ ఈ ప్రాజెక్ట్‌కు తన ప్రత్యేకమైన మాస్ విజన్‌ను తీసుకువస్తాడని, ఎన్టీఆర్‌లోని మరో కోణాన్ని తెరపై తీసుకువస్తాడని అభిమానులు భావిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## కృష్ణ లీల తిరిగొచ్చిన కాలం మిస్టీరియస్ టీజర్



యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ %డ% మాటలు- అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా టైటిల్ మోషన్ పోస్టర్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. 'ప్రేమించడం, ప్రేమించబడడం.. రెండు కర్మలే. ఈ ప్రేమని అనైతికంగా అనుభవించాలనుకున్నా, అవాయిడ్ చేయాలనుకున్న, అది మరింత కాంప్లికెటెడ్ అయి, ఎన్ని జన్మలైనా నీకు సరైన పాఠం నేర్పే వరకు వదలదు"అనే పవర్ ఫుల్ వాయిస్ తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్ లో దేవన్ క్యారెక్టర్ వేరియేషన్స్, డిఫరెంట్ టైం లైన్స్, మిస్టీరియస్ కథనం.. సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచాయి.

## 'డాన్ బాస్కో'లో కీలక పాత్రధారిగా మిర్నా మీనన్



ఎమెర్జింగ్ నిర్మాణ సంస్థ శ్రీ మాయ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోన్న ఔట్ అండ్ ఔట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డాన్ బాస్కో'. శైలేష్ రమ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ నాగ వంశీ బావమరిది రుష్య హీరోగా నటిస్తున్నారు. ఇటీవల ప్రారంభమైన ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా పూర్తవుతుంది. తాజాగా జైలర్, నాసామి రంగ చిత్రాల ఫేమ్ మిర్నా మీనన్‌ను ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రముఖ నటుడు మురళీ శర్మ ఇందులో ప్రిన్సిపాల్ విశ్వనాథ్ పాత్రలో నటిస్తుండగా.. లెక్చరర్ సుమతి పాత్రలో మిర్నా మీనన్ నటిస్తున్నారు. ఇంకా మౌనిక, రాజ్‌కుమార్ కసిరెడ్డి, విష్ణు ఓయ్ తదితరులు ఈ ఎంటర్‌టైనింగ్ రైడ్‌లో ఇతర పాత్రల్లో కనిపించ నున్నారు. 'డాన్ బాస్కో' అనే టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమా క్యాప్షన్ ఆసక్తికరంగా ఉంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044